

జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## నల్లగొండ

## సూర్యాపేట - యాదాద్రి భువనగిరి

శనివారం 12 ఏప్రిల్ 2025 www.prajajyothinews.com పేజీలు :10


### హనుమాన్ జయంతి ఉత్సవాలు

## శాంతియుతంగా జరుపుకోవాలి



శోభ యాత్ర నిర్వహించే సమయంలో ఇతర మతాల వారి మనోభావాలను కించపరిచే నినాదాలు చేయరాదు

సామాజిక మాధ్యమాలలో అభ్యంతరకరమైన పోస్టులు, తప్పుడు ప్రచారాలను చేస్తే కఠిన చర్యలు తప్పవు

జిల్లా పరిధిలో డీజే లకు అనుమతి లేదు

జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

# ప్రమాదకరంగా ...

# మూలమలుపు





గరిడేపల్లి,ఏప్రిల్ 11(ప్రజా జ్యోతి): గరిడేపల్లి-అలింగాపురం రోడ్డు లో గల గరిడేపల్లి స్మశాన వాటిక వద్ద మూలమలుపు ప్రమాదకరంగా ఉంది.స్మశాన వాటిక మూలమలుపు వద్ద ఏ మాత్రం స్పీడ్ వచ్చిన ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇటీవల ఈ రోడ్డును డబుల్ రోడ్డుగా విస్తరించినా మూల మలుపు వద్ద ప్రమాదసూచిక బోర్డులు ఏర్పాటు చేయలేదు. ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యం ట్రాక్టర్లో పోసుకొని ఈ మూలమలుపు వద్దకు రాగ ఇప్పటివరకు మూడు బోరాలు కింద పడి ధాన్యం నేల పాలయ్యాయిశుక్రవారం మధ్యాహ్న సమయంలో మఠంపల్లి మండలానికి చెందిన రైతు బోరెం పోసుకొని రాగ మూలమలుపు వద్ద పల్టీ కొట్టగా అదే మూల మలుపు వద్ద ఒడ్లు చెరుక్కుంటూ కూర్చున్న దిర్శించర్ల

### ప్రత్యేక ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారం పై

## అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలి

- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



### రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి ఒక్కరు

## కట్టుబడి ఉండాలి

ఎమ్మెల్యే: వేముల వీరేశం

-జై బాపు జై భీమ్ జై సంవిధాన్ పై అవగాహన కార్యక్రమం

- ర్యాలీ పాల్గొన్న ఎమ్మెల్యే వేముల ఎమ్మెల్సీ శంకర్ నాయక్



## ప్రధాన మంత్రి మోడీ దిష్టి బొమ్మ దగ్ధం

**సామాన్యులకు దెబ్బ మీద దెబ్బ**

**పెరిగిన పెట్రోల్,డీజిల్,గ్యాస్ ధరలపై నిరసన**



**గరిడేపల్లి,ఏప్రిల్ 11(ప్రజా జ్యోతి):** శుక్రవారం గరిడేపల్లి మండలం వెలిదండ గ్రామంలో పెరిగిన పెట్రోల్,డీజిల్,గ్యాస్ ధరలపై నిరసన వ్యక్తం చేస్తూ గ్రామ కా ంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి మోడీ దిష్టి బొమ్మ దగ్ధం చేశారు .మలి దశ ఉద్యమకారుడు మేకల నాగేశ్వరావు మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం గ్యాస్ సిలిండర్ పై ప్రత్యేకంగా 50 రూపాయలు పెంచి,పెట్రోల్, డీజి ల్ పై పరోక్షంగా ఎక్సైంజ్ డ్యూటీ 2% పెంచి రాష్ట్ర ప్రభుత్వంపై అదనపు భారం మోపడం బాధాకరమన్నారు. కందుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సామా న్యులకు దెబ్బ మీద దెబ్బ వేస్తున్న కేంద్ర ప్రభుత్వం విధానాలను వ్యతిరేకిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెన్నగాని సాంబయ్య,సర్పంచ్ ఆదూరి కోటయ్య,పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగావేంపాడులో రఘురామ ప్రధమ వార్షికోత్సవం





**నిడమనూరు, ఏప్రిల్11(ప్రజా జ్యోతి):**శ్రీ హనుమంత్, సీతారామలక్ష్మణ పరివార సమేత, శ్రీ రఘురామ స్వామి ప్రధమ వార్షికోత్సవ మహోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా శుక్రవారం వేంపాడులో బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి ఆధ్వర్యంలో మహా అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అర్వ స్వాతిఅశోక్, చింతల శంకర్, పొలగోని శ్రీను, బుర్రి పరమేష్, వెంపటి రాము, రాగం రవి,పోతుగంటి కొండల్,దొడ్డ శ్రీను,కూరాకుల మల్లేష్, శిరసనగండ్ల మధు, శిరసనగండ్ల రాంబాబు,వెంపటి అంజి,ఊట విజయ్, నడ్డి నాగరాజు, రాగం శంకర్, రామ్ శంకర్,బుసిరెడ్డి ఫౌండేషన్ సభ్యులు, వేంపాడు గ్రామ ప్రజలు ,తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతిబాపూలే చేసిన సేవలను నేటి విద్యార్థులకు ఆదర్శం -నిడమనూరుతహశీల్దార్ కృష్ణయ్య



**నిడమనూరు,ఏప్రిల్ 11(ప్రజాజ్యోతి) :**అన్ని వర్గాల సమానత్వానికి కృషి చేసిన మహాత్మ జ్యోతిబాపూలే సేవలు నేటి సమాజం ఆచరిస్తున్నదని నిడమానూరు తహశీల్దార్ కృష్ణయ్య అన్నారు. నిడమానూరు మార్కెట్ కార్యాలయంలో మహాత్మ జ్యోతి జ్యోతిబాపూలే జయంతి పురస్కరించుకోనిఆయన చిత్ర పటానికి పూలమాల లు వెరసి నివాళులు అర్పించారు . ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జ్యోతిబాపూలే అశాయలను నేరవేర్చాలని కోరారు.జ్యోతిబాపూలే చేసిన సేవలను నేటి విద్యార్థులకు, చిన్న పిల్లలకు అధికారులు, సామాజికవేత్తలు అవగాహన కల్పించేందుకు కృషి చేయాలన్నారు.కార్యక్రమంలో నిడమానూరు మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం ,డిటి రాజిరెడ్డి, మార్కెట్ కార్యదర్శి, నిడమానూరు పిఏసిఎస్ సీఈవో జానయ్య గౌడ్, అలుగుబెల్లి వెంకట్ రెడ్డి,రైతులు, హమాలి కార్మికులు మార్కెట్ సిబ్బంది ,తదితరులు,పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి రైతు బాంధవుడు

- ఊరూరా కొనుగోలు కేంద్రాలు
- ధాన్యం కొనుగోలు కేంద్రాలు రైతులు సద్వినియోగం చేసుకోవాలి
- దళారులకు దాన్యం అమ్మి మోసపోవద్దు
- మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి,డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు



**తుంగతుర్తి, ఏప్రిల్ 11,(ప్రజా జ్యోతి):** రైతు బాంధవుడు,రైతుల కష్టాలు తెలిసిన వ్యక్తి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి,ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి, డిసిఎంఎస్ డైరెక్టర్ తుంగతుర్తి సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు అన్నారు. తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ ఆదేశానుసారం శుక్రవారం మండల పరిధిలోని తుంగతుర్తి, వెంపటి, గొట్టిపర్తి, తూర్పు గూడెం, గానుగ బండ, కేశవాపురం గ్రామాల్లో ఐకెపి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రైతన్నలు ఆరుగాలం కష్టపడి పండించిన ప్రతి గింజనూ రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని తెలిపారు. రైతుల సౌకర్యార్థం గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఐకెపి కేంద్రాల్లో దాన్యం కొనుగోలు చేసి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధరను పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ దయానంద్ , ఏవో బాలకృష్ణ,ఏపిఎం రాంబాబు, సిసి రామయ్య,సీఎఫ్ నర్సింగ్ నాయక్,కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ కిషన్ రావు, మండల అధ్యక్షుడు దొందరి గోవర్ధన్, జిల్లా నాయకులు కిషన్ రావు, జై భీమ్ మండల కోఆర్డినేటర్ మాచర్ల అనిల్ క్యాస్ట్రో, పెద్ద బోయిన అజయ్, మార్కెట్ డైరెక్టర్ సగ్గం నరసయ్య, కేతిరెడ్డి రవీందర్ రెడ్డి, కేతిరెడ్డి లతా విజయకుమార్ రెడ్డి,కలకోట్ల మల్లేష్, అనూక్,పాల్వాయి నాగరాజు, అబ్బగాని సత్యనారాయణ, మురగుండ్ల వీరయ్య, గుండగాని అంజయ్య, భాషబోయిన వెంకన్న, గుండగాని సుధాకర్, మహేందర్,మంగళపల్లి నాగరాజు,ఆయా గ్రామాల ఏఈవోలు,ఐకెపి నిర్వాహకులు, రైతులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# పోషక విలువలు ఉన్న ఆహార పదార్థాలు తీసుకోవాలి:నకిరేకంటి సునీత



**చిట్యాల ఏప్రిల్ 11(ప్రజా జ్యోతి)** పోషక విలువలు ఉన్నటువంటి ఆహార పదార్థాలు తీసుకోవాలని అంగన్వాడి సూపర్వైజర్ నకిరేకంటి సునీత అన్నారు.

చిట్యాల మండలము ఉరుమడ్ల,తాళ్ల వెల్లంల గ్రామంలో అంగన్వాడీ కేంద్రాలలో పోషణ మాసం కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ సూపర్వైజర్ హాజరై ఆమె మాట్లాడుతూ మొదటి 1000 రోజులు పిల్లలు ఎదుగ ుదలకు ఎంతో ప్రాముఖ్యత ఉంటుందని గ్రామీణ ప్రాంతాలలో ఏ కాలంలో దొరికే ఆహార పదార్థాలు ఆ కాలంలో తీసుకోవాలని ఎక్కువ ప్రోటీన్స్ మినరల్ విటమిన్స్ ఉన్న ఆహార పదార్థాలు తీసుకోవాలని స్థానికంగా దొరికే కూరగాయలు ఆహార పదార్థాలు తీసుకోవాలని అప్పుడే పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్ ఉపేందర్,ఏఎన్ఎం స్వరాజ్యం,శైలజ ,పద్మ,అంగన్వాడీ టీచర్లు పి అంజమ్మ,జి లలితజి ధనమ్మ, కే ధనలక్ష్మి,ఆశ వర్కర్లు పద్మ,నర్మదా,కే రేణుక,గర్భవతులు,బాలింతలు,పిల్లలు తదితరులు పాల్గొన్నారు.కి ధనలక్ష్మి అంగన్వాడీ టీచర్లు శైలజ పద్మ హెల్త్

# అటల్ జి శతజయంతి ఉత్సవాలలో చలో బస్తీ కార్యక్రమం

**చిట్యాల ఏప్రిల్ 11(ప్రజా జ్యోతి)** చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని ఒకటో వార్డు శివనేనిగూడెంలో చిట్యాల బిజెపి పట్టణ అధ్యక్షులు గుండాల నరేష్ గౌడ్ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది అనంతరం అటల్ జీ శతజయంతి ఉత్సవాల్లో భాగంగా గాం చలో బస్తీ చలో కార్యక్రమంలో భాగంగా స్థానిక మహాలింగేశ్వర ఆలయంలో పూజలు నిర్వహించి ఆలయ ప్రాంగణంలో పరిశుభ్రపరచి అనంతరం స్థానిక చెరువులో కంపచెట్లను తొలగించడం జరిగింధి. పాఠశాలలో స్వచ్ఛభారత్ కార్యక్రమం లో భాగంగా అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి మాస శ్రీనివాస్ బిజెపి జిల్లా నాయకులు పల్లె వెంకన్న చికలంమెట్ల అశోక్



జయారపు రామకృష్ణ బూత్ అధ్యక్షులు దామరోజు నాగరాజు కందాటి చంద్రారెడ్డి పాలకూర వెంకన్న తదితరులు పాల్గొన్నారు

## అణగారిన వర్గాల అభ్యున్నతికి పూలే కృషి

**కోదాడ టౌన్,ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి):** అణగారిన వర్గాల అభ్యున్నతికి జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని కాంగ్రెస్ పార్టీ సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు కోదాడ మాజీ సర్పంచ్ పారా సీతయ్య అన్నారు. గురువారం పూలే వర్ధంతి సందర్భంగా పులి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహక అధ్యక్షుడు ఎడవల్లి బాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పాలూరి సత్యనారాయ, మాజీ కౌన్సిలర్ గుండెల సూర్యనారాయణ ఉన్నారు.




# మహిళా విద్యాభివృద్ధికి ఎనలేని కృషి చేసిన మార్గదర్శి జ్యోతిరావు పూలే: జిట్టా నగేష్



**చిట్యాల ఏప్రిల్ 11(ప్రజా జ్యోతి)** అణగారిన వర్గాల అభ్యున్నతికి, మహిళా విద్యాభివృద్ధికి ఎనలేని కృషి చేసిన మార్గదర్శి మహాత్మా జ్యోతిరావు పూలే అని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య లు అన్నారు.చిట్యాల మండల కేంద్రంలో శుక్రవారం నాడు సిపిఎం, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పూలే జయంతి సందర్భంగా వారు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజిక తత్వవేత్త,సమసమాజ నిర్మాణం కోసం నిరంతరం కృషి చేసిన పూలే దంపతులు అందరికీ ఆదర్శ ప్రాయమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ టీ సి మెంబర్ పామనుగుళ్ళ అచ్చాలు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ, మండల నాయకులు బొబ్బిలి సుధాకర్ రెడ్డి, ఐతరాజు యాదయ్య,కెవిపీయస్ మండల నాయకులు గాదె ఐలేష్, వివిధ ప్రజా సంఘాల నాయకులు రుద్రవరం మహేష్,దూడల యాదయ్య, పల్లపు పెంటయ్య, కాంగ్రెస్ నాయకులు బోడ శ్రీను,బీ యస్ పి నాయకులు గ్యార మారయ్య తదితరులు పాల్గొన్నారు.

**వెలిమినేడు లో జ్యోతిరావు పూలే జయంతి**

వెలిమినేడులో జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మల్లం మహేష్ అనంతరం మాట్లాడుతూ అన్నగారిన వర్గాల అభివృద్ధి కోసం పాటుపడిన మహనీయులు జ్యోతిరావు పూలే అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆరూరి దుర్గయ్య,అడపు రమేష్, సురుకంటి మోహన్ రెడ్డి,అరూరి శంభయ్య,దేశబోయిన లింగస్వామి,దేశ బోయిన నరసింహ,ఏరుకొండ బసవయ్య,గోలి సాయికిరణ్,గోలి నరసింహ,నర్సిరెడ్డి,యాదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# డివైఎఫ్ఐ యువ చైతన్య సైకిల్ యాత్ర పోస్టర్ ఆవిష్కరించిన

## - రామన్నపేట సి.ఐ వెంకటేశ్వర్లు




**రామన్నపేట ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి)** ఏప్రిల్14 నుంచి 20 వరకు 6 రోజులపాటు 16మండలాలు,55 గ్రామాలు 250 కిలోమీటర్లు డ్రగ్స్,గంజాయి,ఆన్లైన్ బెట్టింగ్ లపై యువతను చైతన్య పరిచేందుకు డివైఎఫ్ఐ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటి ఆధ్వర్యంలో నిర్వహించే యువ చైతన్య సైకిల్ యాత్ర పోస్టర్ ను రామన్నపేట సి.ఐ వెంకటేశ్వర్లు,ప్రభుత్వ హాస్పిటల్ డాక్టర్ వీరన్న, ఎక్సైజ్ ఎస్సై శోభారాణి చేతుల మీదుగా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. దేశంలో డ్రగ్స్ ప్రధాన సమస్యగా మారిందని మాదకద్రవ్యాలు మారుమూల గ్రామాల్లోకి,పాఠశాలల వరకు చేరడం ఆందోళన కరమైన విషయమని అన్నారు. గ్రామాల్లో యువత డ్రగ్స్ గంజాయి,ఆన్లైన్ బెట్టింగ్ లకు అలవాటు పడి నిండు జీవితాలను బలి చేసుకుంటున్నారని యువతలో చైతన్యం తీసుకురావడానికి సైకిల్ యాత్ర దోహదం చేస్తుందని, ఇలాంటి కార్యక్రమాలు చేయడం అభినందనీయమని కొనియాడారు ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటి సభ్యులు మాజీ వైస్ ఎంపిపి నాగటి ఉపేందర్,జిల్లా సహాయ కార్యదర్శి మెట్టు శ్రవణ్,మండల అధ్యక్షులు శానగొండ రామచంద్రం,మాజీ రాష్ట్ర కమిటీ సభ్యులు నీల ఐలయ్య, మాజీ జిల్లా నాయకులు మునుకుంట్ల లెనిన్, డివైఎఫ్ఐ మండల నాయకులు ఆకిటి శీను, మేడి ముకుంద, గుణగంటి మల్లేష్, కూనూరు నరేష్, ఆవనగంటి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# కోదాడ లో ఘనంగా అయ్యప్ప స్వామి జన్మ దిన వేడుకలు

**కోదాడ టౌన్, ఏప్రిల్ 11 ( ప్రజా జ్యోతి):** అయ్యప్ప స్వామి జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకొని కోదాడ పట్టణంలో అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి ఆధ్వర్యంలో శుక్రవారం వేడుకలు ఘనంగా జరిపారు.పట్టణంలో వివిధ ప్రాంతాల్లో తెల్లవారుజాము నుండి అయ్యప్ప స్వామికి తొమ్మిది రకాల అభిషేకాలు, గణపతి, సుదర్శన హెూమాలు, పూర్ణాహుతి, మహా రుద్రాభిషేకం వంటి పూజా కార్యక్రమాలు గురుస్వాములు కన్నుల పండువగ నిర్వహించారు. ఈ సందర్భంగా వేలాదిగా తరలి వచ్చిన అయ్యప్ప భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి కోదాడ అధ్యక్షులు వంగవీటి నాగరాజు, స్వామి పుల్లయ్య, బత్తిని కృష్ణ, చంద్రశేఖర్, వెంకటేష్, సత్యనారాయణ, జగనీ ప్రసాద్, మడత రవి, ఎర్నేని బాబు, పైడిమర్రి సత్తిబాబు, గుల్లపల్లి సురేష్, రమేష్, బొలిశెట్టి కృష్ణయ్య, ముంద్రా రంగారావు అయ్యప్ప భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## కామ్రేడ్ పైలా వాసుదేవరావుకు ఘన నివాళి

**ఆలేరు, ఏప్రిల్ 11(ప్రజాజ్యోతి):** సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ కార్యదర్శి కామ్రేడ్ పైలా వాసుదేవరావు 15వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం ఆలేరు పార్టీ కార్యాలయంలో విప్లవ నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మామిడాల బిక్షపతి (ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు) మాట్లాడుతూ పైలా త్యాగ, తపనలతో కూడిన విప్లవ మార్గంలో జీవించారని, ఆయన పోరాటాలు దోపిడీ వ్యవస్థను భయపెట్టాయని అన్నారు. కమ్యూనిస్టు విప్లవకారులు నిరంతరం చస్తూ పుడుతూనే ఉంటారని, విప్లవం అనేది నిత్యనిర్బంధాలతో, అనేక త్యాగాలతో కూడుకున్నదని, కమ్యూనిస్టు విప్లవకారులు నిరంతరం కష్టజీవులు, కార్మిక వర్గం, పేదల పక్షాన నిలబడి పోరాడే ప్రజా నాయకులని, ఆ కోవకు చెందిన వాడే కామ్రేడ్ పైలా వాసుదేవరావు ఒకరని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో నక్సలైట్ నాయకుడిగా ప్రభావంతమైన విప్లవోద్యమాన్ని నిర్మించాడని ముఖ్యంగా నక్సల్బరి, శ్రీకాకుళ గిరిజన సాహిత రైతాంగ పోరాట వారసత్వంలో ఎన్నో విలువైన, ఉన్నతమైన విప్లవ ప్రజా ఉద్యమాలను నడిపాడని అన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి ఇక్కిరి సహదేవ్ అధ్యక్షతన సభ జరిగింది. నాయకులు జనార్ధన్, సోమయ్య, అడివయ్య, రాజయ్య, కుమార్, పద్మ సుదర్శన్, నాగరాజు, సమరసింహారెడ్డి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



# పూలే జయంతి



**కోదాడ టౌన్ ,ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి):** కోదాడమహాత్మా జ్యోతిబా పూలే జయంతిని శుక్రవారం కోదాడ కేఆర్ఆర్ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించారు. పలువురు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎన్ఎస్ఎస్ విభాగం బాధ్యుడు, తెలుగు ఉపన్యాసకుడు వేముల వెంకటేశ్వర్లు, అధ్యాపకులు ఆర్.పిచ్చిరెడ్డి, గుండా యాదగిరి, రేపాకుల గురవయ్య, ఈ నర్సింహారెడ్డి, ఎన్.జ్యోతిలక్ష్మి, ఆర్.చంద్రశేఖర్, టీ మమత, డీఎస్ రావు తదితరులు పాల్గొన్నారు.

# కోదాడ బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా చింతకుంట లక్ష్మీనారాయణ రెడ్డి



**కోదాడ టౌన్ ,ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి):** కోదాడ బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి పాలేటి నాగేశ్వరరావు అధ్యక్షుడు చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి తో పాటు కార్యవర్గంతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఉపాధ్యక్షుడిగా ఉయ్యాల నరసయ్య, ప్రధాన కార్యదర్శిగా రామిశెట్టి రామకృష్ణ, జాయింట్ సెక్రెటరీ ఎండి నయీమ్, లైబ్రరీ సెక్రటరీ, షేక్ కరీముల్లా, ట్రెజరర్ కోదూరి వెంకటేశ్వరరావు, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ బండారు రమేష్ బాబు, లేడీ రిప్రజెంటివ్ ధనలక్ష్మి, ఈసీ మెంబర్లు ఎన్ కృష్ణమూర్తి, వెంకటాచలం, ఎడ్లపల్లి వెంకటేశ్వర్లు, హుస్సేన్, నవీన్ కుమార్, కే మురళి లతో ఎన్నికల అధికారి పాలేటి నాగేశ్వరరావు ప్రమాణ స్వీకారం చేయించి ధ్రువపత్రాలను అందజేశారు. అనంతరం నూతన వర్గానికి శుభాకాంక్షలు తెలుపుతూ పలువురు శాలువా పూల బొకేలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, కేఎల్ఎన్ ప్రసాద్, మాజీ అధ్యక్షులు ఎస్ ఆర్ కె మూర్తి, సుధాకర్ రెడ్డి, నాలం రాజన్న, కందుల కోటేశ్వరరావు, షేక్ బషీర్, వంటి పులి వెంకటేష్, గట్ల నరసింహారావు, రామిరెడ్డి,గాలి శ్రీనివాస్ నాయుడు, ఈదుల కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం



**చిట్యాల ఏప్రిల్ 11(ప్రజా జ్యోతి)**చిట్యాల మండలం సుంకనపల్లి, ఏపూర్ గ్రామాలలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి వైస్ చైర్మన్ ఏసిరెడ్డి దయాకర్ రెడ్డి అనంతరం మాట్లాడుతూ రైతు పండించిన పంట ప్రతి చివరి గింజ వరకు కొనుగోలు కేంద్రాలలో ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సింగల్ విండో చైర్మన్ఏనుగు రఘుమా రెడ్డి,చిట్యాల మండల పార్టీ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీ నరసింహ,సుంకేనపల్లి గ్రామశాఖ అధ్యక్షుడు యకారి లింగస్వామి,పిఎసిఎస్ వైస్ చైర్మెన్ ఆవుల నాగరాజు,సింగల్ విండో డైరెక్టర్ కక్కిరేణి రాములు,బస్సు నర్సింహా,యకారి మారయ్య కక్కిరేణి లింగయ్య,పంతంగి నాగవ చారి సోమలింగం,రాంచంద్రం కక్కిరేణి బొందయ్య నాయకులు కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి



**భువనగిరి,రూరల్ ఏప్రిల్ 11 (ప్రజాజ్యోతి)** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం అనంతరం,గ్రామంలో లక్ష్మీ గణపతి ప్రసన్న ఆంజనేయ స్వామి,దేవాలయము లో ఆలయం ధ్వజస్తంభం ప్రతిష్టాపన చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరై ప్రత్యేక పూజ నిర్వహించి అన్నప్రసాద వితరణ కార్యక్రమం ప్రారంభం చేసిన,బిఆర్ ఎస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడు తు ఆలయ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమం లో కోకల్ల నాగేందర్ ప్రభావతి చింతల వెంకటరెడ్డి ఫకీర్ కొండల్ రెడ్డి,చిగురుపల్లి సోమయ్య వంగేటి బాలరెడ్డి, దండ బోయిన బాలరాజు తదితరులు ఉన్నారు

### జ్యోతిరావు పూలే అందరికీ ఆదర్శం మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి



**భువనగిరి,ఏప్రిల్ 11 (ప్రజాజ్యోతి)** భువనగిరి పట్టణంలో మహాత్మ జ్యోతిరావు పూలే 199 వ జయంతి వేడుకల కార్య క్రమంలో,మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి,మరియు యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి,పాల్గొని విగ్రహానికి,పూలమాలవేసి నివాళులర్పించడం అనంతరం యాదాద్రి,భువనగిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాల యంలో,ఈనెల 27వ తేదీన వరంగల్లో నిర్వహించు కెసిఆర్ బహిరంగ సభ వాల్ పోస్టర్లను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జ్యోతిరావు పూలే అడుగుజాడల్లో యువత నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ జడల అమరేందర్ గౌడ్ పట్టణ అధ్యక్షులు,కిరణ్ కుమార్ రచ్చ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి మైనారిటీ నాయకులు శేక్ మజహర్ బబ్లు,రహీం మోత్కుపల్లి అజయ్ నాగారం సూరజ్ పాల్గొన్నారు.

## వ్యవసాయ కార్మికులకు మౌలిక సౌకర్యాలు కల్పించాలి

**గుండ్ల గూడెంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం**

**వ్యవసాయ కార్మికులకు సభ్యత నమోదు పత్రాలు అందజేస్తున్న పౌలు**



**ఆలేరు, ఏప్రిల్ 12(ప్రజా జ్యోతి):** ఆలేరు మండలంలోని గుండ్లగూడెం గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జూకంటి పౌలు మాట్లాడుతూ ఎండ తీవ్రత మధ్య పని చేస్తున్న కార్మికులకు మంచినీటి సౌకర్యం, ఫస్ట్ ఎయిడ్, కొత్త జాబ్ కార్డులు అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. పెరిగిన గ్యాస్ ధరలు, నిత్యవసర వస్తువుల ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ, మోడీ ప్రభుత్వం బడ్జెట్లో ఉపాధి హామీ పథకానికి తగిన నిధులు కేటాయి ంచాలన్నారు. అర్హులందరికీ ఇళ్లు, ఇళ్ల స్థలాలు, పెన్షన్లు, కొత్త రేషన్ కార్డులు వెంటనే పంపిణీ చేయాలని సూచించారు. గ్యాస్ సబ్సిడీ పేరుతో బ్యాంకుల్లో పడే డబ్బులు ఇప్పటివరకు అందలేదని చెప్పారు. పెండింగ్‌లో ఉన్న ఉపాధి హామీ పథకం కిందని బిల్లులు వెంటనే చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమ ంలో సంఘం మండల కమిటీ సభ్యురాలు గ్యార అండాలు, మిట్టపర్వతమ్మ, చెక్కిళ్ల ఉపేంద్ర, అలివేలు, మడిపల్లి ఆంజనేయులు, మిట్ట శంకరయ్య, జూకంటి విజయలక్ష్మి, పద్మ, అంజమ్మ, రాజమణి, మంజుల, గిరిజ, రేణుక తదితరులు పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన మహనీయుడు జ్యోతిరావు పూలే: పొకల దేవదాస్

**చిట్యాల ఏప్రిల్ 11(ప్రజా జ్యోతి)**చిట్యాల పట్టణంలోని మహనీయుల సెంటర్ లో గల మహాత్మ జ్యోతిరావ్ పూలే జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన మహనీయుల విగ్రహాల పౌండర్,నిర్వహణ చైర్మన్ పోకల దేవదాసు అనంతరం మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతికి మహిళా విద్యాభివృద్ధికి ఎనలేని కృషి చేసిన అయన గొప్ప సంఘసంస్కర్త అని అన్నారు సమ సమాజ నిర్మాణం కోసం నిరంతరం కృషి చేసిన పూలే దంపతులు ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయం అని కొనియాడారు.ఈకార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు జడల చిన్నమల్లయ్య, ఎస్సి విభాగం చైర్మన్ బోడ స్వామి,మాజీ మండల కో ఆప్షన్ నెంబర్ ఏస్ కె ఇబ్రహీం,పోకల అశోక్,దేశపాక రాజేష్,గంగారము గణేష్,బెల్లి సత్తయ్య,సిలివేరు శేఖర్,బొబ్బలి రామ్ రెడ్డి,కోమిడాల నర్సిరెడ్డి,ఏళ్ల మల్లేష్, ఏర్పుల పరమేష్, పోషబోయిన నరసింహ,ఏళ్ల చంద్రశేఖర్,ఫరీద్,బోడ శ్రీను,నూనె శ్రీకాంత్ జుట్టు స్వామి తదితరులు పాల్గొన్నారు



# చెరువులు నింపాలని అడిగితే కోపమెందుకు?

**- ఎమ్మెల్యే వైఖరిపై మండిపడుతున్న బిఆర్ఎస్**



**ఆలేరు, ఏప్రిల్ 11(ప్రజాజ్యోతి):** గ్రామ చెరువులు నింపాలని కోరిన రైతులపై ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అసహనం వ్యక్తం చేయడం సిగ్గుచేటు అని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంగుల శ్రీనివాస్ విమర్శించారు. శుక్రవారం కొలనుపాక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్ర ప్రారంభోత్సవం లో పాల్గొనడానికి వచ్చిన ఎమ్మెల్యే రైతుల సమస్యలు విన్నపుడు స్పందించకుండా వెళ్లిపోవడం బాధాకరమన్నారు. రైతులను ఆదుకునే బాధ్యత ఉన్న ఎమ్మెల్యే కనీస హామీ ఇవ్వకపోవడం ఖండించదగిన చర్యగా తెలిపారు. నష్టపోయిన రైతులకు వెంటనే పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో గ్రామ శాఖ అధ్యక్షుడు జంగస్వామి, డైరెక్టర్ మల్లేష్ గౌడ్, మాజీ ఎంపీటీసీ అంజయ్య, విద్యార్థి విభాగం నేత భానుచందర్, నాయకులు నరేందర్, కాలేంధర్ గౌడ్, భాస్కర్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# బాలసదనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

**భువనగిరి,ఏప్రిల్ 11 (ప్రజాజ్యోతి)** అనాధ,పాక్షిక అనాధ పిల్లలకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా,ఉంటుందని దానికి అనుకూలంగా బాలసదన భవనం నిర్మించు కుంటు న్నామని భువనగిరి శాసన సభ్యులు,కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు.శుక్రవారం,భువనగిరి బై పాస్ రోడ్,సింగన్నగూడెం ఎస్టి పోస్ట్ మెట్రిక్ హాస్టల్ చౌరస్తా సము దాయం,పక్కన దాదాపు 1 కోటి 34 లక్షల అంచనాతో బాలసదనం,భవనాన్ని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ హనుమంత రావు,తో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా భువనగిరి శాసనసభ్యులు మాట్లాడుతూ,భవన నిర్మాణం నాణ్యత ప్రమా ణాలతో పనులు,చేపట్టాలని, నిర్మాణ పనులు 6 నెలల వ్యవధిలో పూర్తిచేసి,6 నుండి 18 సంవత్సరాల,లోపు వయసు అనాధ,పాక్షిక పిల్లలకు ఉపయోగపడేలా భవనం అం దంగా తీర్చిదిద్దాలని, త్వరతగతిన,పనులు పూర్తి చేసి అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖ బాబురావు,



జిల్లా,సంక్షేమ అధికారి నరసింహారావు,మున్సిపల్ కమిషనర్ రాజలింగంసి డి పి ఓ,రమ బీ ఆర్ బీ,కోఆర్డినేటర్ అనంతలక్ష్మి,జిల్లా సంక్షేమ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛంద సేవ సామాజిక కార్యకర్తల ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయండి



**రామన్నపేట ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి)** ఏప్రిల్ 14 డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా రామన్నపేటలో నిర్వహిస్తున్నటువంటి మెగా రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని స్వచ్ఛంద సేవ సామాజిక కార్యకర్తలు కోరారు స్థలం. అంబేద్కర్ విగ్రహం పక్కన సంజీవయ్య నగర్ ఉదయం 10 గంటలకు మొదలవుతుంది పోస్టర్ని (సిఐ) వెంకటేశ్వర్ మరియు (ఎస్సై) మల్లయ్య చేతుల మీదుగా ఆవిష్కరించి ముఖ్య అతిధులుగా ఆహ్వానించడం జరిగింది. సిఐ మాట్లాడుతూ రక్తదానం చేయడం వల్ల ముఖ్యంగా బిపి షుగర్ లాంటి వ్యాధులు నియంత్రణలో ఉంటాయి, 18 సంవత్సరాలు పైబడి ఉన్నవారు బరువు 50 కేజీలు ప్రతి ఒక్కరు రక్తదానం చేయొచ్చు అని చెప్పారు అలానే రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి ఒక లక్షల ఇన్సూరెన్స్ ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో. ఏ ఎస్ ఐ సురేందర్, నోముల యాదగిరి, మేడి సంతోష్, నోముల చిరంజీవి,గట్టు యాదయ్య,అవుల నరసింహ, నోముల ప్రవీణ్,నోముల విష్ణు, మేడి రాజు,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన బ్యాటరీ షాప్ ను ప్రారంభించిన చింతల వెంకటేశ్వర్ రెడ్డి

భువనగిరి,ఏప్రిల్ 11 (ప్రజాజ్యోతి) భువనగిరి పట్టణంలోని నల్లగొండ చౌరస్తాలో, సోమశేఖర్ నెలకొల్పిన నూతన సాయిరాం బ్యాటరీ షాప్ ను బి,ఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి ప్రారంభించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ యువత వ్యాపార రంగంలో ముందుకు రావాలని,ధనార్జనె ధ్యేయంగా కాకుండా,ప్రజలకు నాణ్యమైన వస్తువులు అమ్మాలని తెలిపారు.చింతల వెంట దండబోయిన బాలరాజు తదితరులు పాల్గొన్నారు.



# గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలపై ఐద్వా వినూత్న నిరసన

**పెంచిన గ్యాస్ ధరలు తక్షణమే తగ్గించాలి: బట్టుపల్లి అనురాధ**




**మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న ఐద్వా నాయకురాలు**

**గ్యాస్ సిలిండర్ తో నిరసన వ్యక్తం చేస్తున్న బట్టుపల్లి అనురాధ**

**ఆలేరు, ఏప్రిల్ 12(ప్రజా జ్యోతి):** గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరల పెంపును వ్యతిరేకిస్తూ ఐద్వా మహిళా సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఆలేరు పట్టణంలోని కాటమయ్యబస్తీలో వినూత్న నిరసన చేపట్టారు. ఖాళీ గ్యాస్ బండలకు పూలమాలలు వేసి, కట్టెల పొయ్యి వెలిగిస్తూ ధరల పెంపును తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి బట్టుపల్లి అనురాధ మాట్లాడుతూ, కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం ధరలు పెంచడం వల్ల నిత్యావసరాల ధరలు చుక్కల్లోకి వెళ్లాయని, పేదలు మరియు మధ్యతరగతి ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉజ్వల యోజన లబ్ధిదారులపై కూడా ధరల భారాన్ని మోపడం దారుణమన్నారు. కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా వ్యవహరిస్తూ సామాన్యులపై భారాన్ని పెడుతున్న కేంద్ర ప్రభుత్వాన్ని ఆమె తీవ్రంగా విమర్శించారు. ఇలాగే కొనసాగితే దేశవ్యాప్తంగా మహిళలు పెద్ద ఎత్తున తిరగబడతారని హెచ్చరించారు. అనంతరం మహిళలు మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఐలి చంద్రకళ, రాజబోయిన భాగ్య, ఘనగాని భాగ్యమ్మ, మొరిగాడి అనిత, రుద్రవీణ స్వప్న, కుడుదుల భాగ్యమ్మ, లక్కాకుల లలిత, ఎలగందుల పద్మ, మెరుగు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కట్టుబడి ఉండాలి ఎమ్మెల్యే: వేముల వీరేశం

**-జై బాపు జై భీమ్ జై సంవిధాన్ పై అవగాహన కార్యక్రమం**

**- ర్యాలీ పాల్గొన్న ఎమ్మెల్యే వేముల ఎమ్మెల్సీ శంకర్ నాయక్**



**నకిరేకల్ ఏప్రిల్ 11 ( ప్రజా జ్యోతి)**అంబేద్కర్ సామాజిక న్యాయం కోసం చేసిన పోరాటం రాజ్యాంగంలోని విలువలను ప్రజలకు చేరవేయడం కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్ష్యంగా భావించాలనీ నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం అన్నారు. నకిరేకల్ పట్టణంలోని పన్నాలగూడెం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద జై బాపు జై భీమ్ జై సంవిధాన్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించి నకిరేకల్ పట్టణంలోని భారీ ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్సీ శంకర్ నాయక్ తో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల అనంతరం మాట్లాడుతూ భారతదేశపు స్వాతంత్ర్య పోరాటంలో మహాత్మా గాంధీ చూపిన అహింసా మార్గం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాణంలో చేసిన విశేష కృషి మన రాజ్యాంగం అందించిన సమానత్వం న్యాయం వంటి విలువలను గౌరవించేందుకు భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ జై బాపు జై భీమ్ జై సంవిధాన్ అనే కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ ప్రారంభించింది. జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం దేశవ్యాప్తంగా పాదయాత్రలు గ్రామస్థాయి బ్లాక్ స్థాయి జిల్లాస్థాయి రాష్ట్రస్థాయిలో ర్యాలీల ద్వారా కొనసాగించి ప్రజలకు అవగాహన కల్పించడం కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమన్నారు ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో కొన్ని శక్తులు మన రాజ్యాంగాన్ని స్వాతంత్ర్య సమరయోధులను అవమానిస్తున్నాయని అలాంటి పరిస్థితుల్లో మనందరం ఐక్యంగా నిలిచి ఈ ఉద్యమంలో పాలుపంచుకొని రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలన్నారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి  సంబంధిత సభ్యులతో ప్రతిజ్ఞ చేయించారు. అంతకుముందు పన్నాలగూడెం క్యాంప్ ఆఫీసులో జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వివక్ష లేని సమానత్వ సమాజం సమాజం కోసం జీవితాంతం శ్రమించిన గొప్ప సామాజిక తత్వవేత్త జ్యోతిబాబు పూలే అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలో ఉన్నటువంటి నాయకులు వివిధ మండలలా పార్టీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు



# ప్రత్యేక ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారం పై అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలి

**- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**



**నల్గొండ ఏప్రిల్11(ప్రజాజ్యోతి ప్రతినిధి):** ప్రత్యేక ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తుల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో వయో వృద్ధులు, దివ్యాంగుల కై ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. సదరం సర్టిఫికెట్లు జారీ చేయాలని, ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని, పెన్షన్లు మంజూరు చేయాలని దివ్యాంగులు దరఖాస్తులను సమర్పించగా, తమ పిల్లల నుండి పోషణ భత్యం ఇప్పించాలని, పిల్లలు తమను పోషించే విధంగా చూడాలని, అలాగే భూముల సమస్యలు ష్కరించాలని కోరుతూ వయోవృద్ధులు దరఖాస్తులను సమర్పించారు. శుక్రవారం నిర్వహించిన ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమంలో (72) మంది దివ్యాంగులు, వయోవృద్ధులు వారి సమస్యల పరిష్కారానికి దరఖాస్తులను సమర్పించారు. దరఖాస్తుల స్వీకరణ అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రత్యేక ప్రజావాని ద్వారా వచ్చిన దరఖాస్తుల పరిష్కారం పై అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని అన్నారు. కాగా కర్ణాటక రాష్ట్రం గుల్బర్గ పట్టణానికి చెందిన నాగమ్మ అనే మహిళ మనస్థాపానికి గురై ఇంట్లో నుండి బయటకు వచ్చి నల్గొండ రైల్వే స్టేషన్ లో ఉండగా సామాజిక కార్యకర్త భీమనపల్లి శ్రీకాంత్ గుర్తించి మహిళా శిశు సంక్షేమ శాఖకు సమాచారం అందించగా, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు నాగమ్మను వైద్య కళాశాలలో చేర్పించి ప్రథమ చికిత్స అందించిన అనంతరం గత 3 రోజులుగా సఖి సెంటర్లో ఆశ్రయం కల్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ఫోన్ ద్వారా సమాచారం అందించగా, శుక్రవారం నాగమ్మ కుటుంబ సభ్యులు నల్గొండకు రాగా, జిల్లా కలెక్టర్ సమక్షంలో నాగమ్మ ను కుటుంబ సభ్యులకు అప్పగించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వయోవృద్ధుల సంరక్షణ, వారి బాగోగుల బాధ్యత వారు కన్న పిల్లలపై ఉంటుందని, అందువల్ల ప్రతి ఒక్కరూ వారి తల్లిదండ్రులను ప్రేమానురాగాలతో చూసుకోవాలని అన్నారు. అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, జెడ్పి సీఈఓ ప్రేమకరణ్ రెడ్డి, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, జిల్లా సంక్షేమ శాఖ అధికారిని కృష్ణవేణి, నల్గొండ, దేవరకొండ, చండూరు ఆర్డీవోలు వై. అశోక్ రెడ్డి, రమణారెడ్డి, శ్రీదేవి, తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. అనంతరం అదనపు కలెక్టర్ ఆధ్వర్యంలో సదరం సర్టిఫికెట్లకు సంబంధించి యు డి ఐ డి పై రూపొందించిన గోడపత్రికను ఆవిష్కరించారు.



# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జై భీమ్, జై బాపు, జై సంవిధాన్ కార్యక్రమం

**- రాజ్యాంగ పరిరక్షణకు కాంగ్రెస్ పార్టీ ప్రమాణం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు**




**ఆలేరు, ఏప్రిల్ 12(ప్రజాజ్యోతి):** ఆలేరు మున్సిపల్ పరిధిలోని 11వ మరియు 12వ వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జై భీమ్, జై బాపు, జై సంవిధాన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఏం ఏ ఎజాజ్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ శిల్పి డా. బీఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని కాపాడాలని, కాపాడుకోవాలని ఈ సందర్భంగా పాల్గొన్న నాయకులు ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలేరు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఏం.ఏ. ఎజాస్, సింగిల్ విండో డైరెక్టర్ సాగర్ రెడ్డి, 12వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి మల్లెల శ్రీకాంత్, మాజీ ఎంపీటీసీ %వీఎ%. జైనొద్దిన్, 1వ వార్డు కౌన్సిలర్ శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎగ్గిడి యాదగిరి, ఓబీసీ రాష్ట్ర నాయకుడు ఎగ్గిడి శ్రీశైలం యువజన కాంగ్రెస్ నాయకులు ముదిగొండ శ్రీకాంత్, ఆలేటి అనిల్, ఎగ్గిడి మల్లయ్య, ఎండి ఖలీల్, జెట్ట సిద్ధులు, ఆలేటి పాండు, ఎండి. రఫీక్, ఎండి. గౌస్, జూకంటి ఉప్పలయ్య, జూకంటి సంపత్, బుడిగె సిద్ధులు, కలకుంట్ల లోకేష్, కాసుల భాస్కర్, ఎండి. జలీల్, వెళ్ళ నవీన్, ఎండి. జవీద్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి సందర్భంగా ప్రముఖుల ఘన నివాళి

**కొలనుపాకలో పూలే విగ్రహానికి పూలమాలలు వేసి సత్కారం**



**ఆలేరు, ఏప్రిల్ 11(ప్రజాజ్యోతి):** సామాజిక వైతాళికుడు, అభ్యుదయవాది, సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి సందర్భంగా శుక్రవారం కొలనుపాక గ్రామంలో పలువురు ఘనంగా నివాళులర్పించారు. గ్రామంలోని జైన్ మందిర్ సమీపంలోనున్న పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన సేవలను గుర్తుచేసుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ స్త్రీ విద్య కోసం తన నివాసాన్నే పాఠశాలగా మార్చిన మహనీయుడు పూలే అని, కుల వ్యవస్థ నిర్మూలనకు సత్యశోధక సమాజ్ స్థాపించి సమాజంలో ఐక్యతకు దోహదపడిన గొప్ప సమాజ సంస్కర్త అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గడ్డం నాగరాజు, బల్లెపు సంపత్ కుమార్, తుంగ కుమార్, అఖిలపక్ష నాయకులు గొట్టం విజేందర్ రెడ్డి, జంగస్వామి, భోగ శ్రీనివాస్, చాడ రాజు, మాజీ సర్పంచులు గంగుల శ్రీనివాస్, మోత్కూరి ఐలయ్య, మామిడాల సోమయ్య, కోఆపరేటివ్ డైరెక్టర్ ఆరె మల్లేశం, మామిడాల నరసింహులు, మామిడాల అంజయ్య, గాదే సోమిరెడ్డి, మామిడాల భానుచందర్, రవి, పత్రిక విలేకరులు పాపకారి మాధవరెడ్డి, దూడల సాగర్, ఎదునూరి భాస్కర్, బైరి కాలేంధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



**హాలియా,ఏప్రిల్11(ప్రజా జ్యోతి) :** సామాజిక సంస్కర్త జ్యోతిరావు పూలే 198వ జయంతి వేడుకలు పట్టణంలోని శ్రీ శ్లోక పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ కుకడాల ఆంజనేయులు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా జీవిత చరిత్రను,దళిత బహుజనుల కోసం  చేసినటువంటి కృషిని తెలుపుతూ సేవలను కొనియాడాం నేటి సమాజం పూలే ను ఆదర్శంగా తీసుకోవాలి సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

## రైతు పండించిన ప్రతి గింజ ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది:

**వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరపతమ్మ సుదీర్.**



**నడిగూడెం, ఏప్రిల్ 11, ప్రజా జ్యోతి:**రైతు పండించిన ప్రతి గింజ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రైతులు ఎవరు ఆందోళన పడొద్దని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరపతమ్మ సుదీర్ అన్నారు.శుక్రవారం మండలంలోని కాగిత రామచంద్రాపురం పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.అనంతరం మాట్లాడాతూ రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో ధాన్యం విక్రయించి, ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధర తో పాటు, కింటాకు 500 రూపాయల బోనస్ ను ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సరిత,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు బూత్కూరి వెంకటరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ గోసుల రాజేష్, మాజీ సర్పంచ్ మంచికంటి వెంకటరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండు శ్రీనివాస్,రామిని విజయవర్ధన్ రెడ్డి,దున్నా శ్రీనివాస్,బంధారావు మల్లికార్జున్, పాతకోట్ల నాగేశ్వరరావు, విశ్వనాధ రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్లు, సీఈవో, ఏఈఓ, రైతులు పాల్గొన్నారు.

## డైమండ్ చెస్ అకాడమి లో సమ్మర్ క్యాంప్ ను ప్రారంభించిన సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ ఇంటర్నేషనల్ క్రీడాకారిణి మాశెట్టి దివ్యశ్రీ నేతృత్వంలో చెస్ అకాడమీ



**మిర్యాలగూడ, ఏప్రిల్ 11, ( ప్రజాజ్యోతి ):**చదరంగం క్రీడతో మేధస్సు పెరుగుతుందని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ మాలెంపాటి అన్నారు. శుక్రవారం మిర్యాలగూడ పట్టణంలోని రెడ్డి కాలనీలో ఎస్బిఐ ఏడిపి బ్యాంక్ సమీపంలో ఇంటర్నేషనల్ చెస్ క్రీడాకారిణి మాశెట్టి దివ్యశ్రీ నేతృత్వంలో నడుస్తున్న డైమండ్ చెస్ అకాడమీ చెస్ సమ్మర్ క్యాంప్ ను సబ్ కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదరంగం మెదడుకు శిక్షణ ఉపయోగపడి, మనో వికాసం పెంపొందుతుద న్నారు. వేసవి సెలవులలో చిన్నారులు, విద్యార్థులకు చెస్ క్రీడలు ఎంతోగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ సందర్భంగా ఇంటర్నేషనల్ చెస్ క్రీడాకారిణి మాశెట్టి దివ్యశ్రీ మాట్లాడుతూ డైమండ్ చెస్ అకాడమీ ద్వారా గ్రామీణ చెస్ క్రీడాకారు లను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో తీర్చిదిద్ద డమే తన లక్ష్యమన్నారు. తన వద్ద శిక్షణ పొందిన చాలామంది క్రీడాకారులు రాష్ట్ర జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభను కనబరిచి పతకాలు, మెమొంటోలు, అవార్డులు పొందారని తెలిపారు. సమ్మర్ క్యాంప్ తో పాటు ఆన్ లైన్ ద్వారా చెస్ శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నామని తెలిపారు.ఆసక్తి ఉత్సాహవంతులైన చెస్ క్రీడాకారులు ఈ వకాశాన్నిసద్వినియోగం చేసుకోవాలని దివ్యశ్రీ కోరారు. ఈ కార్యక్రమంలోదామరచర్ల తహసిల్దార్ జవహర్ లాల్, లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ మాజీ సెక్రటరీ, డైమండ్ నేతనిధి వ్యవస్థాపకులు లయన్ మాశెట్టి శ్రీనివాస్ (డైమండ్) మాశెట్టి గీత. జర్నలిస్టులు, తదితరులు పాల్గొన్నారు.



# వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్



**కొండమల్లేపల్లి, ఏప్రిల్ 11, (ప్రజా జ్యోతి):** మండలంలోని బాంబ్లితండా వద్ద ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని, కొండమల్లేపల్లి పిఎసిఎస్ చైర్మన్ డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో, దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ శుక్రవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా పిఎసిఎస్ కేంద్రాల్లో వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం ద్వారా రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం కృషి చేస్తోంది అని పేర్కొన్నారు. రైతులంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ దిగుబడిని నేరుగా మార్కెట్‌కు చేరుస్తూ లాభదాయకంగా మలచుకోవాలని ఆయన సూచించారు. టిపిసిసి సభ్యులు %ఆ% పిఎసిఎస్ చైర్మన్ డా. దూదిపాల వేణుధర్ రెడ్డి , రైతుల శ్రమకు గౌరవం ఇవ్వాలంటే, వారికి సరైన ధర కల్పించాలి. ఈ వడ్ల కొనుగోలు కేంద్రం ద్వారా రైతులు మధ్యం దారుల అవసరం లేకుండానే తమ ఉత్పత్తిని నేరుగా విక్రయించుకోవచ్చు. ఇది గ్రామీణ ఆర్థిక వ్యవస్థను గణనీయంగా బలోపేతం చేస్తుంది. రైతు సంక్షేమమే మా ప్రథమ కర్తవ్యంగా మేము భావిస్తున్నాము అని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, డి సి ఓ పత్య నాయక్, ఎంపిడిఓ బాలరాజు రెడ్డి, మార్కెట్ సెక్రటరీ రవీందర్ రెడ్డి, డిటిసిఎస్ హన్మంతు శ్రీనివాస్ గౌడ్,మండల పార్టీ అధ్యక్షులు వేమన్ రెడ్డి, మాజీ ఎంపీపీ మేకల శ్రీనివాస్ యాదవ్, సీఈఓ తిరుపతి రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెద్దిరెడ్డి సుధాకర్,సయ్యద్ దస్తగిరి,వర్కింగ్ ప్రెసిడెంట్ బొడ్డుపల్లి సైదులు,మాజీ వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు,మాజీ జడ్పీటీసీ సలహాదారుడు యుగంధర్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ లాలు నాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, యువ నాయకులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువకులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ జయంతి ఉత్సవాలు శాంతియుతంగా జరుపుకోవాలి

**శోభ యాత్ర నిర్వహించే సమయంలో ఇతర మతాల వారి మనోభావాలను కించపరిచే నినాదాలు చేయరాదు**

**సామాజిక మాధ్యమాలలో అభ్యంతరకరమైన పోస్టులు, తప్పుడు ప్రచారాలను చేస్తే కఠిన చర్యలు తప్పవు**

**జిల్లా పరిధిలో డీజే లకు అనుమతి లేదు**

**జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్**



**నల్గొండ ఏప్రిల్ 11(ప్రజాజ్యోతి ప్రతినిధి):** హనుమాన్ జయంతి సందర్భంగా శోభయాత్రలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగిందని జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. హనుమాన్ శోభాయాత్ర లో ప్రజలకు ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా నిర్దేశించిన మార్గం ద్వారా, సమయపాలన పాటిస్తూ శాంతియుతంగా ర్యాలీ నిర్వహించుకోవాలని అన్నారు. శోభ యాత్ర నిర్వహించే సమయంలో ఇతర మతాల వారి మనోభావాలను కించపరిచే విధంగా నినాదాలు చేయరాదని మత సామరస్యంతో సోదరభావంతో ర్యాలీ నిర్వహించుకోవాలని అన్నారు. సామాజిక మాధ్యమాలలో అభ్యంతరకరమైన పోస్టులు, తప్పుడు ప్రచారాలను పోస్ట్ చేస్తూ వివాదాలకు దారి తీసే విధంగా పోస్ట్ చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ ద్వారా 24/7 పర్యవేక్షిస్తూ నిరంతరం నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఎలాంటి తప్పుడు ప్రచారాలను సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేసినా వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. హనుమాన్ శోభాయాత్ర నిర్వహులు బాధ్యతగా శాంతియుతంగా ర్యాలీ నిర్వహిస్తూ పోలీసు వారి సూచనలూ పాటిస్తూ సహకరించగలరని అన్నారు. **డీజే లకు అనుమతి లేదు జిల్లా ఎస్పీ** నల్గొండ జిల్లా పరిధిలోని బహిరంగ ప్రదేశాల్లో ఉపయోగించే డీజే లతో సహా అధిక వాల్యూమ్ సౌండ్ ఎమిటింగ్ సిస్టమ్‌ల వినియోగంపై నిషేధం విధించడం జరిగిందని అన్నారు. బహిరంగ ప్రదేశాల్లో డీజేలు నుంచి ఉత్పన్నమయ్యే అధిక డెసిబెల్స్ కారణంగా మానవ ఆరోగ్యం మరియు మానసిక ఆరోగ్యంపై హానికరమైన ప్రభావాలు పడుతున్న కారణంగా నిషేధించడం జరిగింది ఎట్టి పరిస్థితుల్లోనూ వినియోగించ రాదని అన్నారు.

# హైదరాబాద్లో జరిగే వక్ఫ్ బచావో మార్చ్ ను జయప్రదం చేయాలని ముస్లిం సంఘాల పిలుపు

**భువనగిరి,ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి)** పార్లమెంట్లో అక్రమంగా ప్రవేశపెట్టిన వక్ఫ్ సవరణ బిల్లుకు,నిరసనగా ఈనెల 13వ తేదీన హైదరాబాద్ లోని ట్యాంక్బండ్ పై జరిగే,వక్ఫ్ బచావో,మార్చ్ లోయాదాద్రి భువనగిరి జిల్లా నుండి ఎస్సీ ఎస్టీ,బీసీ,మైనార్టీలు,పెద్ద ఎత్తున పాల్గొని నిరసన తెలపాలని ముస్లిం సంఘాలు కోరడం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న యాదాద్రి భువనగిరి జిల్లా వక్ఫ్ ప్రొటెక్షన్ కమిటీ అధ్యక్షులు ఎండి ఇంతియాజ్ మాట్లాడుతూ ఇటీవల మోడీ అక్రమంగా ముస్లింల భూములు లాక్కోవాలని దురుద్దేశంతో,వక్ఫ్ సవరణ బిల్లును ప్రవేశపెట్టడం జరిగిందని ఇది రాజ్యాంగానికి విరుద్ధమని ఈ అక్రమ బిల్లును పూర్తిగా ఖండిస్తున్నామని తెలిపారు.అదేవిధంగా అల్లా పేరుతో పేద,బడుగు బలహీన వర్గాల,ముస్లిం ల సంక్షేమం కోసం దానం చేసిన భూములను లాక్కోవడం ఎంతవరకు,సమంజసం అని బిజెపి ప్రభుత్వంపై తీవ్రంగా మండిపడ్డారు.వక్ఫ్ సవరణ బిల్లును ఉపసంహరించు కోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.లేనియెడల కార్యచరణ ప్రకటించి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని బీజేపీ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.అలాగే హైదరాబాద్లో జరిగే వక్ఫ్ బచావో మార్చ్ లో ఉమ్మడి నల్లగొండ నలుమూలల నుండి యువత పెద్ద ఎత్తున పార్టీలకు అతీతంగా జెండాలను పక్కన పెట్టి,ధర్నాలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో అసద్ సహెల్,భువనగిరి పట్టణ మైనార్టీ యూత్ లీడర్ సయ్యద్ ఆమెర్,వక్ఫ్ ప్రొటెక్షన్ కమిటీ ఉపాధ్యక్షులు ఎండి ఇస్తియాక్,ఇస్మాంపూర యూత్ లీడర్ ఆసిమ్,ఎండి ఆసిఫ్ నాయకులు సయ్యద్ ఆదిల్ ఎండి రాషెడ్ ఎండి నసీమ్, సయ్యద్ షకీల్ తదితరులు పాల్గొన్నారు.



# చేనేత కార్మికులకు త్రిఫ్ట్ పథకంపై న్యాయం చేస్తాం

## - చేనేత కార్మికులతో మంత్రి

**ఆలేరు, ఏప్రిల్ 10(ప్రజాజ్యోతి):** త్రిఫ్టు తన పథకం ద్వారా చేనేత కార్మికులకు న్యాయం చేస్తామని చేనేత, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఆలేరు పట్టణానికి చెందిన పద్మశాలి కార్మికులు హైదరాబాదులోని మంత్రిని కలిసిన సందర్భంగా పద్మశాలీల త్రిఫ్ట్ ఫండ్ సమస్యపై నేడు నేతలు కలిసి వివరాలు అందజేశారు. పద్మశాలీలకు జరుగుతున్న అన్యాయాన్ని మంత్రి వివరించగా సావధానంగా తిన్న మంత్రి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ మేరకు మంత్రివర్యులు చేనేత జౌళి శాఖ కమిషనర్ శైలజ రామయ్యర్ గారితో చర్చించి, త్రిఫ్ట్ పథకం కింద అనుబంధ కార్మికులకు ఇప్పటివరకు చెల్లించబడుతున్న రూ. 600ను రూ. 800కి పెంచారు. ఇకపై చేనేత కళాకారులకు ప్రతినెల రూ. 1200, అనుబంధ కార్మికులకు రూ. 800 చెల్లింపు యధావిధిగా కొనసాగనున్నది. ఈ కార్యక్రమం సెక్రటేరియట్ లో మంత్రి సమక్షంలో జరిగింది. చేనేత కళాకారుల తరపున మంత్రి గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షులు కమర్తపు మురళి, యాదాద్రి



భువనగిరి జిల్లా అధ్యక్షులు చిక్కా వెంకటేశ్వర్లు, పద్మశ్రీ అవార్డు గ్రహీత చింతకింది మల్లేశం, ఆలేరు పట్టణ కార్మిక సంఘం అధ్యక్షులు గట్టు రాజు, ప్రధాన కార్యదర్శి మెరుగు శ్రీధర్, ఎలగందుల సిద్ధులు, అమృతం నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ వరవర రంగనాయక స్వామివారి బ్రహ్మోత్సవాలు

## - నేడు శ్రీ వరవర రంగనాయక స్వామివారి కళ్యాణ మహోత్సవం



**కోదాడ టౌన్, ఏప్రిల్ 11 ( ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని గణపవరం గ్రామంలో శ్రీ వరవర రంగనాయక స్వామి వారి అధ్యయనోత్సవ వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు దేవాలయ చైర్మన్ ఇర్ల లక్ష్మారెడ్డి శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆయన మాట్లాడారు. గ్రామంలో ప్రతిష్టాత్మకంగా శ్రీ వరవర రంగనాయక స్వామి వారి అధ్యయనోత్సవ , వార్షిక బ్రహ్మోత్సలు ఈనెల 8వ తేదీ నుండి 14వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా ఈనెల 12వ తేదీ అనగా నేడు రాత్రి 9 గంటలకు స్వామివారికి ఎదుర్కోలు మహోత్సవం నిర్వహిస్తారు. రాత్రి 10 గంటలకు శ్రీ వరవర రంగనాయక స్వామి వారి కళ్యాణ మహోత్సవం కార్యక్రమం నిర్వహిస్తారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని కోరారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీ వరవర రంగనాయక స్వామి యూత్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రెండు తెలుగు రాష్ట్రాల స్థాయి పురుషుల ఇన్విటేషన్ కాబట్టి పోటీలు శుక్రవారం ప్రారంభించారు. అదేవిధంగా 12వ తేదీ అనగా నేడు ముగ్గుల పోటీలు, సాయంత్రం ఏడు గంటలకు డాన్స్ బేబీ డాన్స్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 13వ తేదీ నాడు ట్రాక్టర్ ట్రక్క రివర్స్ పోటీలు నిర్వహించబడునని తెలిపారు. రాత్రి 7 గంటలకు లైటింగ్ ప్రభల ఊరేగింపు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు

**ఆలయ చరిత్ర**

సూర్యాపేట జిల్లా కోదాడ మండలం గణపవరం గ్రామంలో వేంచేసివున్న శ్రీ వరవర రంగనాయక స్వామి వారి విశిష్టత ఏమనగా, పూర్వం రామానుజా ఆళ్వార్లు స్వయంగా సంసార బంధంలో చిక్కుకున్న వారికి ఉపదేశములను కారుణ్యముతో ప్రసాదించి వారిని ఉద్ధరించుటయే కాక, 74 సంస్థనాధిపతులను నియమించి మన సనాతన ధర్మమును ప్రచారం చేయు సమయములో ప్రతి ఒక్కరికి తెలుసుకోవాలనే కోరిక కలదని గ్రహించి "శ్రీ వైష్ణవ ఆలయములను" నిర్మింపచేసినారు. ఈ కాలములోనిదే "లక్ష్మీనారాయణ, వరవరముని, శ్రీదేవి, భూదేవి, అండాళమ్మ దేవతామూర్తుల విగ్రహములచే నిర్మించబడిన శ్రీ వరవర రంగనారాయణ స్వామి వారి దేవాలయము. లక్ష్మీనారాయణ పరమ పదము నుండి శ్రీ రంగ విమానమున సత్యలోకమునకు వేంచేసి బ్రహ్మదేవుడిచే ఆరాధించబడెను. తర్వాత ఇక్ష్వాకుని ప్రార్ధనతో ఆయోధ్య నందు రఘుకులము, రాజులచే ఆరాధించబడెను. అనంతరం శ్రీరాముడు నారాయణుడను విభీషణుడుకు బహుకరించి లంకకు వెళ్ళమనెను. అట్టి సమయములో మార్గమధ్యమున విభీషణుడు నారాయణను శ్రీరంగం నందు దించెను. ఆ సమయంలో శ్రీరంగం , సౌందర్యమును చూసి లక్ష్మీ నారాయణుడు శ్రీరంగదామము నందు 'దక్షిణ' ముఖముగా చూస్తూ ఉండిపోయెను. అందువల్లనే శ్రీ రంగనాధ ఆలయములకు దక్షిణ ముఖ ద్వారం ఉండును. శ్రీ రామాయణంలో శ్రీరాముడు తన కులదైవం , ధనము అయిన 'శ్రీరంగనాధునికి తానే స్వయంగా తిరువారాధనము సమర్పించేవాడట. ఇంతటి మహాశక్తి కల్గిన, పిలిచిన వెంటనే పలికీ, వరాలిచ్చే శ్రీ వరవర రంగనాయక స్వామి ఆలయం మన గణపవరం గ్రామములో కొలువై ఉండుట జిల్లా వాసులకు అదృష్ట భాగ్యం.



# జ్యోతిబాపూలే చేసిన సేవలు నేటి యువత కు ఆదర్శం. సూదగాని శ్రీహరి



**యాదగిరిగుట్ట ,ఏప్రిల్ 11(ప్రజాజ్యోతి) :** అన్ని వర్గాల సమానత్వానికి కృషి చేసిన మహాత్మ జ్యోతిబాపూలే సేవలు నేటి సమాజం ఆచరిస్తున్నదని యాదాద్రి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సూదగాని శ్రీహరి అన్నారు. కోర్టు ఆవరణలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సూదగాని శ్రీహరి మహాత్మ జ్యోతి జ్యోతిబాపూలే జయంతి పురస్కరించుకోని ఆయన చిత్ర పటానికి పూలమాలలు వెరసి నివాళులు అర్పించారు . ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జ్యోతిబాపూలే అశాయలను నేరవేర్చాలని కోరారు. జ్యోతిబాపూలే చేసిన సేవలను నేటి యువత విద్యార్థులకు, చిన్న పిల్లలకు అధికారులు, సామాజికవేత్తలు అవగాహన కల్పించేందుకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో యాదాద్రి బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు గుడ్ల స్వామి, ఎన్ బి ఎస్ ఎస్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా, యాదాద్రి జిల్లా కార్యదర్శి మొగుళ్ళ రాజిరెడ్డి, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు పెంట రమేష్, కార్యదర్శి ఐరేణి కృష్ణ, సహాయం కార్యదర్శి కొన కోన్నె వెంకటేష్, కోశాధికారి దండబోయిన గణేష గణేష్ యాదవ్, స్పోర్ట్స్ , కల్చరల్ బి.రేణుక, ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్లు శారసి సంతోష , బొందుగుల నవిత తదితరులు,పాల్గొన్నారు.

# చిన్ననాటి మిత్రుల కలయిక



**హాలియా,ఏప్రిల్11(ప్రజా జ్యోతి)** ఒకే ఊరిలో చదువుకున్నారు. కలసి మెలసి తిరిగారు. స్థాయి పెరిగిన చిన్ననాటి స్నేహాన్ని మరిచిపోలేదు. మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి శుక్రవారం నల్గొండ జిల్లాలోని మిర్యాలగూడ పట్టణములో ప్రైవేట్ కార్యక్రమంలో పాల్గొని తిరుగు ప్రయాణంలో హాలియా పట్టణంలో నివాసం ఉంటున్న తన చిన్ననాటి మిత్రుడు బూడిద గోవింద్ యాదవ్ ని గుర్తు చేసుకుని వస్త్ర దుకాణానికి విచ్చేసి తన చిన్న నాటి మిత్రుని మర్యాదపూర్వకంగా కలిశారు. తమ చిన్న నాటి స్నేహం గుర్తుంచుకొని తన వస్త్ర దుకాణానికి విచ్చేసి కొద్దిసేపు మిత్రులతో ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ని పట్టు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో బొమ్మిరెడ్డి సుబ్బారెడ్డి,బూడిద శ్రీనివాస్ యాదవ్,దాసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, చల్ల మట్టా రెడ్డి,చెరుపల్లి ముత్యాలు, చింతకాయల శ్రీనివాస్ యాదవ్,చవ్వ వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి



**పెన్ పహాడ్ మండలం ఏప్రిల్ 11(ప్రజా జ్యోతి):.** ప్రాచీన భారతదేశ చరిత్రలో బుద్ధుడు, మధ్యయుగ భారతదేశ చరిత్రలో కబీర్ దాస్,ఆధునిక భారతదేశ చరిత్రలో మహాత్మా జ్యోతిరావ్ పూలేను ఆదర్శంగా తీసుకున్న సింబల్ ఆఫ్ నాలెడ్జ్ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గురువు అయిన మహాత్మ జ్యోతిరావు పూలే అని దళిత బహుజన శ్రామిక యూనియన్ జిల్లా ఇన్చార్జి దాసరి శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా 198వ జయంతిని సూర్యాపేట జిల్లా పెన్ పహాడ్ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గూడెపురి ఉపేందర్,గద్దల వెంకటేశ్వర్లు, గూడీపూరి రవి,గండమల్ల నాగార్జున,మొలుగూరి బాబు,కొండ కిరణ్,ధరవత్ శీను నాయక్, సన్నాయిల సైదులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 11(ప్రజాజ్యోతి):** ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మెప్మా డీఎంసీ ఇన్చార్జ్ రేణుక అన్నారు. శుక్రవారం సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని కుడకుడలో మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. రైతులు, కొనుగోలు కేంద్ర నిర్వాహకులు ప్రభుత్వ నిబంధనలను పాటించాలని అన్నారు. గ్రేడ్-ఏ ధాన్యానికి రూ. 2320,సాధారణ రకం ధాన్యానికి రూ. 2300 మద్దతు ధర లభిస్తుందని అన్నారు. అనంతరం మాజీ కౌన్సిలర్ వేములకొండ పద్మ సైదులు మాట్లాడుతూ రైతుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడు రైతులకు అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టీఎంసీ శ్వేత,సీవోలు రోజా,సువర్ణ, నాయకులు దయాకర్ రెడ్డి, చింతమల్ల రమేష్,తన్వీర్ హుస్సేన్, బానోతు సైదులు, సురేష్, రవి, నాగరాజు, నవీన్,రవి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే తో కలిసి ఘనంగా జ్యోతి రావు పూలే కు నివాళులు అర్పించిన మాజీ కౌన్సిలర్ నాజీమా సలవొద్దీన్



**భువనగిరి,ఏప్రిల్ 11(ప్రజాజ్యోతి)** జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా, భువనగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డితో కలిసి,పూలె విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన 27వ వార్డు కాంగ్రెస్, పార్టీ మాజీ కౌన్సిలర్ నాజీమా సలావుద్దీన్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే అని ఈరోజు యువత పూలే ఆశలకు అనుగుణంగా పనిచేయాలని ఆయన స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని అన్నారు.ఎమ్మెల్యే వెంట యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతరావు, నాయకులు బర్రె నరేష్,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మా పూలే జయంతి వేడుకలు!



**రామన్నపేట ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి)** పలివాడ ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో పూలే జయంతి సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు రాచకొండ సుధారాణి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికై అవిశ్రాంత కృషి చేసిన సంఘ సంస్కర్త, సామాజిక తత్వవేత్త. ఆధునిక యుగ వైతాళికులు మహాత్మా పూలే గొప్పతనాన్ని వివరించి వారి అడుగుజాడల్లో నడవాలని పాఠశాల విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో సహచర ఉపాధ్యాయులు ఘాసీరాం, పాల్వంచ హరికిషన్, రఘురాంరెడ్డి, జయశ్రీ, నిర్మళాదేవి, కృష్ణయ్య, భూపాల్, లలిత తదితరులు పాల్గొన్నారు.

## ఆస్తి పన్ను పై 5 శాతం రాయితీ సద్వినియోగం చేసుకోవాలి



**హాలియా,ఏప్రిల్11(ప్రజా జ్యోతి) :** హాలియా మున్సిపాలిటీ పరిధిలోని గృహ,ఆస్తి దారులు 5 శాతం రాయితీ సద్వినియోగం చేసుకోవాలని హాలియా మున్సిపల్ కమిషనర్ యం. రామదుర్గా రెడ్డి కోరారు.శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. 2025-2026 ఆర్థిక సంవత్సరమునకు ఆస్తిపనన్ను ముందుగా చెల్లించి 5 శాతం రాయితీ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ప్రతి ఒక్క గృహ,ఆస్తి పన్ను దారులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని మున్సిపాలిటీ పరిపాలనకు సహకరించాలని కోరారు.గడువుకు ముందు చెల్లించిన పన్ను ద్వారా పట్టణ ప్రజలకు భారం తగ్గే అవకాశం ఉందని తెలిపారు.

## దేవాలయ అభివృద్ధికి భక్తుల సహకారం అవసరం...



**హాలియా,ఏప్రిల్11(ప్రజా జ్యోతి)**హాలియాలోని శ్రీ జడల రామలింగేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధికి భక్తుల సహకారం ఎంతో అవసరమని దేవాలయ కమిటీ సభ్యులు అభిప్రాయపడ్డారు.దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో గురువారం సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా దేవాలయాభివృద్ధి సీసీ కెమెరాల ఏర్పాటు దేవాలయంలో గ్రానైట్ తదితర వసతుల ఏర్పాటు పై చర్చించారు. అనంతరం అధ్యక్షుడు చెరుపల్లి ముత్యాలు మాట్లాడుతూ దేవస్థానానికి చెందిన ఫిబ్రవరి నెలలో నిల్వ ఉన్న డబ్బులు రూ.1,21,835లు ఉండగా మార్చి నెలలో ఖర్చుల నిమిత్తం రూ.9270 పొగ ఈనెల 10వ తేదీ నాటికి దేవాలయానికి రూ.1,16,065 లు మిగులు నిల్వ ఉన్నట్లు వివరించారు. ఈ ప్రాంత దాతలకు భక్తులకు ధార్మిక ఆధ్యాత్మిక భక్తి కార్యక్రమాలు జరిగే విధంగా దేవాలయ ప్రాంగణంలో సంబంధిత వాతావరణం కల్పించాలని కమిటీ భావించినట్లు పేర్కొన్నారు. దాతల భక్తుల సహాయంతో దేవాలయాన్ని అభివృద్ధి పరుస్తామని తెలిపారు. సమావేశంలో పిల్లి తిరుపతయ్య గౌరవ అధ్యక్షుడు అంకి శెట్టి రమేష్ న్యాయ సలహాదారు కొమ్మనబోయిన చంద్రశేఖర్ గౌడ్, ఉపాధ్యక్షులు బదిలీ పెద్ద సైదులు, జంపాల అనంతయ్య,సముద్రాల అరవింద్,చిందే లక్ష్మణరావు, మాధవరం నరేందర్ రావు,గోపిశెట్టి సైదులు,గద్దె నాగరాజు,పుట్టా శ్రీనివాస్,రమణారెడ్డి,తన్నీరు పుల్లయ్య,చింతపల్లి వెంకటయ్య, పానుగంటి మల్లయ్య,గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.

# శర్బనాపురంలో జై బాపు, జై భీమ్, జై సమ్మిదాన్




**ఆలేరు, ఏప్రిల్ 11(ప్రజాజ్యోతి):** భారత రాజ్యాంగ పరిరక్షణకై మరియు బడుగు బలహీన వర్గాల హక్కుల కాపాడడమే తమ లక్ష్యం అని టిపిసిసి కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం రోజు ఆలేరు మండలంలోని శర్బనాపురం గ్రామంలో జై బాపు, జై భీమ్, జై సమ్మిదాన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం టిపిసిసి రాష్ట్ర అధ్యక్షుడు మరియు ముఖ్యమంత్రి గౌరవ శ్రీ రేవంత్ రెడ్డి గారు, తెలంగాణ రాష్ట్ర విప్ మరియు ఆలేరు శాసనసభ్యులు గౌరవ శ్రీ బీర్ల ఐలయ్య గారి ఆదేశాల మేరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అంబేద్కర్ గారు రచించిన భారత రాజ్యాంగాన్ని పార్లమెంటులో కించపరుస్తూ మాట్లాడిన అమిత్ షా వ్యాఖ్యలకు నిరసనగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నేతలు మాట్లాడుతూ రాజ్యాంగాన్ని పరిరక్షించటం ప్రతి భారత పౌరుని బాధ్యత అని పేర్కొన్నారు. ప్రజలు ఐక్యంగా పోరాడాలి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలేరు నియోజకవర్గ ఇంచార్జ్ జగ్గారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోట్రాజ్ వెంకటేశ్వరరాజ్, శర్బనాపురం గ్రామ శాఖ అధ్యక్షుడు బుగ్గ నరేష్, సేవాదళ్ మండల అధ్యక్షుడు సైదాపురం సురేష్, మాజీ ఉపసర్పంచ్ గడ్డమీది నరేష్, మాజీ విద్యా కమిటీ చైర్మన్ సిరిగిరి సారయ్య, మాజీ వార్డు మెంబర్ బుగ్గ నవీన్, సీనియర్ నాయకులు సైదాపురం శాంతమ్మ, సీత బిక్షపతి, కారే రమేష్, బోడ నరేష్, బోడ బాబు, బోడ శ్రీకాంత్, అశోక్, బోడ రఘుపతి, బుగ్గ మహేందర్, సుధగాని నవీన్, సైదాపురం ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణం మహోత్సవం



**యాదగిరిగుట్ట ,ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి)** యాదాద్రి కోర్టు బార్ అసోసియేషన్ నూతన అధ్యక్ష,కార్యవర్గ సభ్యులను శుక్రవారం యాదాద్రి కోర్టు ఆవరణలో ఎన్నికల అధికారి మొగుళ్ళ రాజిరెడ్డి ప్రమాణం చేయించారు.అనంతరతజా, మాజీ అధ్యక్షుడు గుడ్ల స్వామి నూతన అధ్యక్షుడు సూదగాని శ్రీహరి చార్జీ అప్పగించారు.అనంతరం నూతన అధ్యక్షులు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో కోర్టు భవనం మంజూరీ కి , న్యాయవాదు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. న్యాయవాదుల ఐక్యతకు కృషి చేస్తానని అన్నారు.అనంతరం నూతన అధ్యక్షులు గుడ్ల స్వామి ని, దప్పు వీరాస్వామిని, ఎన్నికల అధికారి మొగుళ్ళ రాజిరెడ్డి లను పూలదండలు, శాలువా కప్పి సన్మానించారు.అనంతరం.నూతన అధ్యక్ష కార్యవర్గ సభ్యులను భువనగిరి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వెంకటేష్ , ఆలేరు మాజీ అధ్యక్షులు గొట్టిపాముల బాబు రావు, జూకంటి రవీందర్, ఆలేరు నూతన అధ్యక్షులు మిరియాల వనం రాజు, సీనియర్, జూనియర్ న్యాయవాదులు యాదాద్రి బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఘనంగా పూల దండలు, శాలువా కప్పి సన్మానించారు. ఈకార్యక్రమంలో యాదాద్రి బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు పెంట రమేష్, కార్యదర్శి ఐరేణి కృష్ణ, సహాయం కార్యదర్శి కొన కోన్నె వెంకటేష్, కోశాధికారి దండబోయిన గణేష గణేష్ యాదవ్, స్పోర్ట్స్ , కల్చరల్ బి.రేణుక, ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్లు శారసి సంతోష , బొందుగుల నవిత తదితరులు,పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన డిఎంహెచ్ఓ



**గరిడేపల్లి,ఏప్రిల్ 11(ప్రజా జ్యోతి):** గరిడేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డిఎంహెచ్ఓ డా,కోటాచలం తనిఖీ చేశారు.తనిఖీలో భాగంగా సబ్ సెంటర్ వారీగా అన్ని జాతీయ కార్యక్రమాలపై, ఆసుపత్రులలో జరిగిన కాన్పులపై రివ్యూ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు చేసుకునే విధంగా గర్భిణీ స్త్రీలను ప్రోత్సహించాలన్నారు.%చీ.జ.ఙ% (నాన్ కమ్యూనికబుల్ డిసీజెస్) కార్యక్రమంలో భాగంగా 30 సంవత్సరాల పైబడిన వారందరూ తప్పనిసరిగా బి.పి.,షుగర్ పరీక్షలు చేయించుకోవాలి అన్నారు.ప్రస్తుత వేసవి కాలంలో ప్రతి ఒక్కరూ వారి యొక్క పనులను ఉదయం 11 గంటల లోపు మరియు సాయంత్రం నాలుగు గంటల తర్వాత చేసుకోవాలని, మధ్యాహ్నం బయటకు వెళ్లకుండా అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్ళకూడదు అన్నారు.ఓఆర్ఎస్ పాకెట్లను అందుబాటులో ఉంచాలని సిబ్బందికి ఆదేశించారు. ఉపాధి హామీ కూలీలకు వేసవికాలంలో తీసుకునే జాగ్రత్తల గురించి అవగాహన కల్పించి ఓఆర్ఎస్ పాకెట్లను అందజేయాలన్నారు.ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు చిన్నపిల్లలు,వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారు జాగ్రత్తగా ఉండాలన్నారు. వేసవికాలంలో తీసుకునే జాగ్రత్తల గురించి సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ డా,నాజియా %ూ.ా% డా, శ్రీశైలం,డాక్టర్ నరేష్,ఎస్.ఓ వీరయ్య,ఎంటమాలజిస్ట్ సతీష్,పి హెచ్ఎన్ఎం శారద, %చీ%.అంజయ్య గౌడ్, వెంకటరమణ,%జ.జ.జ% రవితేజ, %మీూాం% అశోక్,సాయి స్టాఫ్ నర్స్ యశోద,ఎల్.టి ఉపేందర్ ఏఎన్ఎంలు సరస్వతి,కవిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణం మహోత్సవం.

**యాదగిరిగుట్ట ,ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి)** యాదాద్రి కోర్టు బార్ అసోసియేషన్ నూతన అధ్యక్ష,కార్యవర్గ సభ్యులను శుక్రవారం యాదాద్రి కోర్టు ఆవరణలో ఎన్నికల అధికారి మొగుళ్ళ రాజిరెడ్డి ప్రమాణం చేయించారు.అనంతరతజా, మాజీ అధ్యక్షుడు గుడ్ల స్వామి నూతన అధ్యక్షుడు సూదగాని శ్రీహరి చార్జీ అప్పగించారు.అనంతరం నూతన అధ్యక్షులు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో కోర్టు భవనం మంజూరీ కి , న్యాయవాదు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. న్యాయవాదుల ఐక్యతకు కృషి చేస్తానని అన్నారు.అనంతరం నూతన అధ్యక్షులు గుడ్ల స్వామి ని, దప్పు వీరాస్వామిని, ఎన్నికల అధికారి మొగుళ్ళ రాజిరెడ్డి లను పూలదండలు, శాలువా కప్పి సన్మానించారు.అనంతరం.నూతన అధ్యక్ష కార్యవర్గ సభ్యులను భువనగిరి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వెంకటేష్ , ఆలేరు మాజీ అధ్యక్షులు గొట్టిపాముల బాబు రావు, జూకంటి రవీందర్, ఆలేరు నూతన అధ్యక్షులు మిరియాల వనం రాజు, సీనియర్, జూనియర్ న్యాయవాదులు యాదాద్రి బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఘనంగా పూల దండలు, శాలువా కప్పి సన్మానించారు. ఈకార్యక్రమంలో యాదాద్రి బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు పెంట రమేష్, కార్యదర్శి ఐరేణి కృష్ణ, సహాయం కార్యదర్శి కొన కోన్నె వెంకటేష్, కోశాధికారి దండబోయిన గణేష గణేష్ యాదవ్, స్పోర్ట్స్ , కల్చరల్ బి.రేణుక, ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్లు శారసి సంతోష , బొందుగుల నవిత తదితరులు,పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రలను సద్వినియోగం చేసుకోవాలి

- వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం
- ఆర్డీఓ శేఖర్ రెడ్డి



**చౌటుప్పల్, ఏప్రిల్ 11 ( ప్రజా జ్యోతి )** గ్రామీణ ప్రాంతాలలో ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని చౌటుప్పల్ ఆర్డిఓ శేఖర్ రెడ్డి అన్నారుశుక్రవారం చిన్నకొండూరు లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయడానికి పీఏసీఎస్ వరిసిద్ధంగా ఉందని అన్నారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో విక్రయించాలని కోరారు. ఈ కార్యక్రమం లో చౌటుప్పల్ ఎంఆర్ఓ హరికృష్ణ,మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, ఏపీఎం హరి, బోయ దేవేందర్, బక్క శ్రీనాద్, మాజీ ప్రజా ప్రతినిధులు, సంఘ బంధం అధ్యక్షురాలు, వివోఏలు, కమిటీ మెంబర్స్ పాల్గొన్నారు.

## నేటి నుంచి శ్రీ అభయాంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలు



**నాంపల్లి,ఏప్రిల్ 11(ప్రజా జ్యోతి):** మండలంలోని దామెర గ్రామంలో ఏప్రిల్ 12 శనివారం నుండి 13 ఆదివారం వరకు శ్రీ అభయాంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించబడుతాయని స్థానిక తాజా మాజీ సర్పంచ్ దామెర యాదగిరి పేర్కొన్నారు. 12న గణపతి పూజ, మూల విగ్రహ అభిషేకాలు, అగ్ని ప్రతిష్ట, పుణ్య హవాచనము, తీర్థ ప్రసాదాల వితరణ, పూజా కార్యక్రమం ,13న శ్రీ అభయాంజనేయ స్వామి రథోత్సవం అత్యంత వైభవంగా జరుగుతాయన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి బ్రహ్మోత్సవాలు వీక్షించి, విజయవంతం చేయాలని గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు కోరారు.

## అయ్యప్ప స్వామి జన్మదిన వేడుకలు




**కోదాడ టౌన్ ,ఏప్రిల్ 11 ( ప్రజా జ్యోతి):** అయ్యప్ప స్వామి జన్మదిన సందర్భంగా శుక్రవారం కోదాడ పట్టణంలోని గవర్నమెంట్ హాస్పిటల్ ఎదురుగా భవాని నగర్ నందు కోదాడ అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి వారి ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత అయ్యప్ప దిక్ష సమితి అధ్యక్షులు వంగవీటి నాగరాజు, కార్యదర్శి స్వామి పుల్లయ్య, ప్రచార కార్యదర్శి బత్తిని కృష్ణ, వైస్ ప్రెసిడెంట్ సిహెచ్ చంద్రశేఖర్,ఉప కార్యదర్శి వెంకటేష్, మరియు అరవపల్లి సత్యనారాయణ, జగని ప్రసాద్, మడత రవి గురు స్వామి, మాజీ సర్పంచ్ చైర్మన్ ఎర్నేని బాబు, పైడిమర్రి సత్తిబాబు, గుళ్లపల్లి సురేష్, రమేశ్,బొలిశెట్టి కృష్ణయ్య19 వ వార్డు ప్రముఖులు ముంద్రా రామారావు, పర్వతనేని కృష్ణయ్య, పొనగళ్ళ వీరారెడ్డి, మాజీ కౌన్సిలర్ కొల్ల కోటిరెడ్డి ప్రసన్న, బుసిరెడ్డి ప్రసాద్ రెడ్డి, తూములూరు ఉపేందర్, మందవరపు శ్రీనివాసరావు, శ్యామ్ సుందర్ రెడ్డి, జైపాల్ రెడ్డి తదితరులు భక్తులు పాల్గొన్నారు.

# పూలే భారతదేశంలో మహిళా విద్యకు మార్గదర్శకులు

**ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు..**

**పూలే భారతీయ సామాజిక కార్యకర్త..**

**ప్రజల సమాన హక్కులకై సత్యశోధక్ సమాజ్ స్థాపన..**

**నాంపల్లి, ఏప్రిల్ ,11(ప్రజా జ్యోతి):** ప్రముఖ సంఘ సంస్కర్త, సామాజిక కార్యకర్త మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో స్వేరో స్టూడెంట్స్ యూనియన్ ఆకులపల్లి నరేష్ ఆద్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి దామెర తాజా మాజీ సర్పంచ్ దామెర యాదగిరి మాట్లాడుతూ పూలే భారతీయ సామాజిక కార్యకర్త, కుల వ్యతిరేక సంఘం సంస్కర్త. ఆయన కృషి అనేక రంగాలలో విస్తరించిందన్నారు. మహిళలు మరియు అణగారిన కుల ప్రజలకు విద్యను అందించడంలో ఆయన కృషి ఎంత ఉందన్నారు. ప్రజలకు సమాన హక్కులు పొందెందుకు సత్య శోధక్ సమాజ్ ను స్థాపించారు. బడుగు బలహీనవర్గాల అభ్యున్నతి కొరకు ఎంతో కృషి చేశారని కొనియాడారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. అనంతరం ఉపాధ్యాయులు గాదేపాక వేలాద్రి మరియు తిరుమణి శ్రీను మాట్లాడుతూ సావిత్రి



జ్యోతి బాపులే పేదలకు మిషనరీస్ ద్వారా అందని ద్రాక్షలా ఉన్న విధ్యను అందించారనీ స్మరించుకున్నారు. మహిళా విద్యకు మార్గదర్శకులు అన్నారు. ఈ కార్యక్రమంలో పిపిఎల్ జిల్లా అధ్యక్షుడు అకులపల్లి శ్రీను,బక్క అమరేందర్,ఎదుల్ల గిరి,మాజీ సర్పంచ్ అంజయ్య,పూల యాదగిరి ప్రవీణ్, కోటేష్, నాగర్జున, సైదులు, బాలరాజు పాల్గొన్నారు.

# అత్యుత్తమ సేవలతో ఇండియా లో నెంబర్ వన్ స్థాయికి చేరుకున్న డైకిన్ కూలింగ్ సిస్టమ్స్

- రీజనల్ వైస్ ప్రెసిడెంట్ ఎన్.కుటుంబరావు
- మిర్యాలగూడలో నూతన షోరూం ప్రారంభం



**మిర్యాలగూడ,ఏప్రిల్ 11,( ప్రజాజ్యోతి ):** అత్యుత్తమ సేవలతో, కూలింగ్ సిస్టమ్ ను అందజేయడంలో డైకిన్ సంస్థ ఇండియాలో నెంబర్ వన్ బ్రాండ్ గా ఉందన్నారు ఆ సంస్థ రీజనల్ వైస్ ప్రెసిడెంట్ ఎన్. కుటుంబరావు. శుక్రవారం మిర్యాలగూడ పట్టణంలో రాజీవ్ చౌక్ వద్ద రేస్ కూల్ సిస్టం పేరిట ఏర్పాటుచేసిన నూతన షోరూం ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ ప్రమాణాలతో డైకిన్ కూలింగ్ సిస్టమ్ లు, ఏసీలు రిఫ్రిజిరేటర్లు, గృహ, కమర్షియల్ అవసరాలకు అందజేస్తున్నామని. గత సంవత్సరం 13 వేల కోట్ల టర్నోవర్ తో ఇండియాలో నెంబర్ వన్ స్థానం లో ఉన్నామన్నారు. పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న మిర్యాలగూడ ప్రజలకు అందుబాటులో కి తెచ్చేందుకు నూతనంగా షో రూమ్ను ఏర్పాటు చేయటం జరుగుతుందన్నారు. ఈ షో రూమ్ లో సేల్స్ తోపాటు సర్వీస్ కూడా అందించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ అవకాశాన్ని మిర్యాలగూడ ప్రాంతం ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీ తెలంగాణ ఏరియా మేనేజర్ గణేష్ రావు,ఆర్ ఎ హెడ్ టి. జగదీష్, ఏరియా సేల్స్ మేనేజర్ గిరీష్, షోరూం యజమాన్యం ఎస్. ఆంజనేయ బాబు, ఎల్. వేణుగోపాల్, సర్వీస్ బ్రాంచ్ మేనేజర్ నరసింహారెడ్డి, సేల్స్ ఆఫీసర్ చరణ్ తేజ్, లక్ష్మణ్,క్రాంతి కుమార్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా పలువురు ఘన నివాళులు

**- జ్యోతిరావు విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య**

**ఆలేరు, ఏప్రిల్ 11 (ప్రజాజ్యోతి):** మహాత్మ జ్యోతిరావు పూలే 119వ జయంతి పురస్కరించుకొని ఆలేరు పట్టణం కి చెందిన పలువురు ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. శుక్రవారం ఆలేర్ పట్టణంలోని బస్టాండ్ సమీపంలో ఉన్న జ్యోతిరావు విగ్రహానికి ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎంఏ ఎజాజ్, ముదిగొండ శ్రీకాంత్ పాల్గొన్నారు. బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆలేరు మున్సిపల్ మాజీ చైర్మన్ వస్పరి శంకరయ్య, పుట్ట మల్లేష్ గౌడ్, జూ కంటి శంకర్, కొలుపుల హరినాథ్, మొరిగాడి వెంకటేష్, జల్లి నరసింహులు, పంతం కృష్ణ, పత్తి వెంకటేష్, సారాబు సంతోష్ కుమార్, దెయ్యాల సంపత్, సాయి గూడెం గ్రామ శాఖ అధ్యక్షుడు సుధీర్, భద్రకోట దుర్గేష్, జూకంటి ఉప్పలయ్య, చిమ్మి శివ మల్లు, వస్పరి రవి, చింతకింది వెంకటేష్, ఎండి ఫయాజ్, టింకు సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు ధూపాటి వెంకటేష్ ఆధ్వర్యంలో సిపిఎం మండల కమిటీ నాయకులు ఎంఏ ఇక్బాల్, మొరిగాడి రమేష్, జూకంటి పౌలు, వడ్డేమాన్



బాలరాజు, ఘనగాని మల్లేష్, మొరిగాడి మహేష్, కాసుల నరేష్, మిట్ట శంకరయ్య, మొరిగాడి అజయ్, ఎండి మతిన్, ఎండి ఖలీల్, బర్ల సిద్దులు, ఎర్ర రాజు, ఘనగాని రాజు, బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఎగ్గిడి సంపత్, నందా గంగేష్, కామిటికారి కృష్ణ, బడుగు జహంగీర్, కంతుల శంకర్, సాయి గూడెం గ్రామ శాఖ అధ్యక్షుడు బైరి మహేందర్ గౌడ్, వెంకటేష్, మహిళా మోర్చా కీర్తి, ఎస్సీ మోర్చా సుక్కా రాజు, తోట ప్రశాంత్, చిలుకూరి నర్సిరెడ్డి నివాళులర్పించారు.

## రిపోర్టర్ దూడల సాగర్ జన్మదిన వేడుకలు

**సాగర్ కు శుభాకాంక్షలు తెలియజేస్తున్న పత్రిక విలేకరులు**

**ఆలేరు, ఏప్రిల్ 11 (ప్రజాజ్యోతి)** :ప్రముఖ దినపత్రిక రిపోర్టర్ దూడల సాగర్ జన్మదిన వేడుకలు శుక్రవారం ఆలేరులో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా ఆయన కేక్ కట్ చెయ్యగా, మండల, పట్టణానికి చెందిన పలు దినపత్రికల రిపోర్టర్లు సాగర్ కు పట్టు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అతనికి స్నేహితులు, సహచరులు శుభాకాంక్షలు తెలుపుతూ ఆయురారోగ్యాలతో సుదీర్ఘకాలం జర్నలిజం సేవలందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రిపోర్టర్లు సిరిగిరి స్వామి, భారత్ విభూషణ్ జాతీయ అవార్డు గ్రహీత గంగాధరి సుధీర్ కుమార్, వస్పరి రామచంద్రం తదితరులు ఉన్నారు.



## రైతుల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



**వలిగొండ ఏప్రిల్11 ప్రజాజ్యోతి న్యూస్** రైతుల ఆర్థిక అభివృద్ధి సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం అని స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ లో పీఏసీఎస్ తో పాటు, ఆరూర్ లో పీఏసీఎస్ మరియు, వేములకొండలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరిదాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి ఆయన మాట్లాడుతూ రైతులు ఆరుకాలం కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని రైతులు మధ్య దళారీలకు అమ్మకుండా నాణ్యమైన సరుకును చేసి ప్రభుత్వ కొనుకోలు కేంద్రాలకు తరలించి ప్రభుత్వ మద్దతు ధర పొంది ఆర్థికంగా ఎదగాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మెన్ భీమానాయక్, శ్రీ మత్స్యగిరి ఆలయ కమిటీ ఛైర్మెన్ కొమ్మారెడ్డి నరేష్ రెడ్డి, సివిల్ సప్లై అధికారులు హరికృష్ణ, వనజాత, బాలమణి, తహశీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, పాశం సత్తిరెడ్డి, సురకంటి వెంకట్ రెడ్డి, చిట్టెడి జనార్ధన్ రెడ్డి, చిట్టెది వెంకట్ రాంరెడ్డి, నూతి రమేష్, గుణ్టం లక్ష్మా రెడ్డి, వాకిటి అనంత రెడ్డి,శ్రీధర్ రెడ్డి, సంజీవ రెడ్డి, బోళ్ల శ్రీనివాస్, కంకల కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి జన్మ దిన వేడుకలు



**మోతె ఏప్రిల్ 11( ప్రజా జ్యోతి):** శుక్రవారం మోతె మండల కేంద్రలోని పాత బస్టాండ్ గాంధీ చౌక్ చౌరస్తా వద్ద అయ్యప్ప స్వామి జన్మదిన వేడుకలను అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి వారి ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం కేకు కట్ చేసి భక్తులకు పండ్లు పంపిణి చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి కుంట నారాయణ రెడ్డి, అప్పల లక్ష్మణ్, బొక్క వీరారెడ్డి,గుండ్ల పల్లి నాగేశ్వరావ్, బొడ్డు శ్రీనివాస్,కుంట పద్యమ రెడ్డి , గుంటి సైదులు,నాదెండ్ల కృష్ణ కాంత్,బొక్క ఉపేందర్ రెడ్డి, దోసపాటి వీరబాబు, గురజాల వెంకన్న, కందుల రాకేష్, చింత ఏషోబ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జ్యోతిబాపూలే జయంతి

### పలు రంగాల్లోని నిష్ణాతులకు సన్మానం




**మిర్యాలగూడ, ఏప్రిల్ 11,( ప్రజాజ్యోతి ):** పట్టణంలోని బిసి భవన్ లో శు క్రవారం మహాత్మ జ్యోతిబాపూలే జయంతిని బీసీ జేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ ఉద్యోగస్తులు,పత్రికా రిపోర్టర్,లాయర్ కి ఘనంగా సన్మానం చేశారు. నూతనంగామిర్యాలగూడకు వచ్చిన సబ్ రిజిస్టర్ బలరాం, రెండు రోజుల క్రితం మిర్యాలగూడ బార్ అసోసియేషన్ అధ్యక్షుడి గా ఎన్నికైన నేతి సత్యనారాయణ, ఉత్తమ తెలుగు జర్నలిస్టు అవార్డుకు ఎంపికైన ఆంధ్రప్రభ విలేఖరి గుండెపూరి వెంకటేశ్వర్లు కి బిసి జేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో బీసీ జేఏసీ కన్వీనర్ మారం శ్రీనివాస్, బీసీ రాష్ట్ర నాయకులు కోల సైదులు బీసీ రాష్ట్ర నాయకులు తమ్మడబోం ఐన అర్జున్ బీసీ జేఏసీ కో కన్వీనర్ దాసరాజు జయరాజు యాదవ సంఘం అధ్యక్షులు చేగొండి మురళి యాదవ్, ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించా రు ఈ కార్యక్రమంలో కస్తూరి ప్రభాకర్, డాక్టర్ రాజు, తిరుమలగిరి అశోక్, కొండయ్య నాయుడు పి సత్యనారాయణ, కడప వెంకటేశ్వర్లు డాక్టర్ పండిట్ శ్రీనివాస్ కొండారం శ్రీనివాస్ దుగ్గి శ్రీనివాస్ పోగుల సైదులు అంజి బాబు సుదర్శన్ బాల శ్రీనివాస్ నాయుడు శీలం వీరస్వామి ఎర్రయ్య మధుసూదన ,అడ్వకేట్ నాయిని భాస్కర్ పృథ్వీరాజ్ బత్తుల కృష్ణ ఈశ్వర చారి బ్రహ్మ ముని పి శ్రీనివాస్ నక్క శ్రీనివాస్ పండిట్ శ్రీనివాస్ గంధం సైదులు నారాయణ అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం :ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

**వలిగొండ ఏప్రిల్11 ప్రజాజ్యోతి న్యూస్** రైతుల ఆర్థిక అభివృద్ధి సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం అని స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ లో పీఏసీఎస్ తో పాటు, ఆరూర్ లో పీఏసీఎస్ మరియు, వేములకొండలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరిదాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి ఆయన మాట్లాడుతూ రైతులు ఆరుకాలం కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని రైతులు మధ్య దళారీలకు అమ్మకుండా నాణ్యమైన సరుకును చేసి ప్రభుత్వ కొనుకోలు కేంద్రాలకు తరలించి ప్రభుత్వ మద్దతు ధర పొంది ఆర్థికంగా ఎదగాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మెన్ భీమానాయక్, శ్రీ మత్స్యగిరి ఆలయ కమిటీ ఛైర్మెన్ కొమ్మారెడ్డి నరేష్ రెడ్డి, సివిల్ సప్లై అధికారులు హరికృష్ణ, వనజాత, బాలమణి, తహశీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, పాశం సత్తిరెడ్డి, సురకంటి వెంకట్ రెడ్డి, చిట్టెడి జనార్ధన్ రెడ్డి, చిట్టెది వెంకట్ రాంరెడ్డి, నూతి రమేష్, గుణ్టం లక్ష్మా రెడ్డి,



వాకిటి అనంత రెడ్డి,శ్రీధర్ రెడ్డి, సంజీవ రెడ్డి, బోళ్ల శ్రీనివాస్, కంకల కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేపై అసత్య ఆరోపణలు తగవు

**- విలేకరులతో మాట్లాడుతున్న మాజీ ఎంపీటీసీ ప్రశాంత్ గౌడ్**



**ఆలేరు, ఏప్రిల్ 11 (ప్రజాజ్యోతి):** ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యపై తప్పుడు ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదని తాజా మాజీ ఎంపీటీసీ ఆరే ప్రశాంత్ గౌడ్ బీఆర్ఎస్ నాయకులను తీవ్రంగా హెచ్చరించారు. ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో విలేకరులతో మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గానికి సాగునీరు అందించడంలో ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కీలక పాత్ర పోషించారని, ఇదే విషయంలో కావాలని బీఆర్ఎస్ నేతలు ఆయనపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఆరోపించారు. నియోజకవర్గంలో 120 చెరువులు నింపిన ఘనత ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు చెందుతుందన్నారు. గత 65 రోజులుగా కొలనుపాక వాగు ద్వారా అనేక గ్రామాలకు సాగునీరు అందించడంతో వరి పంటలు పచ్చగా మెరిసిపోతున్నాయన్నారు. ఈ విజయాన్ని చూసి ఓర్చుకోలేక కొలనుపాకలో ఐకెపి సెంటర్ ప్రారంభానికి వచ్చిన ఎమ్మెల్యేతో స్థానిక టీఆర్ఎస్ నేతలు వాగ్వాదానికి దిగారని, దాన్ని తప్పుగా చిత్రీకరించి తప్పుడు ప్రచారం చేస్తున్నారని అన్నారు.టీఆర్ఎస్ నాయకుల తీరు మారకపోతే తగిన బుద్ధి చెప్పే బాధ్యత తమదేనని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు మేకల ఉపేందర్, కొలనుపాక కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు గొట్టం విజెందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి చాడ రాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ సొంటేం మహేష్, పార్టీ నాయకులు గాదె సోమిరెడ్డి, మామిడాల నరసింహులు, అశోక్, రమేష్, జూకంటి శ్రీను, ఒగ్గు సంపత్, ఆలేరు మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బండపల్లి మహేష్, ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షుడు గంధమల్ల నవీన్, యువజన కాంగ్రెస్ నాయకులు అశోక్, వల్దేశ్ మహేష్, మంగల్పల్లి భారత్, దేగల చందు, ఉదరి శ్రీకాంత్, బైరి మహేష్, భాను తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా మూలమలుపు







**గరిడేపల్లి,ఏప్రిల్ 11(ప్రజా జ్యోతి):** గరిడేపల్లి-అలింగాపురం రోడ్డు లో గల గరిడేపల్లి స్మశాన వాటిక వద్ద మూలమలుపు ప్రమాదకరంగా ఉంది.స్మశాన వాటిక మూలమలుపు వద్ద ఏ మాత్రం స్పీడ్ వచ్చిన ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇటీవల ఈ రోడ్డును డబుల్ రోడ్డుగా విస్తరించినా మూల మలుపు వద్ద ప్రమాదసూచిక బోర్డులు ఏర్పాటు చేయలేదు. ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యం ట్రాక్టర్లో పోసుకొని ఈ మూలమలుపు వద్దకు రాగ ఇప్పటివరకు మూడు బోరాలు కింద పడి ధాన్యం నేల పాలయ్యాయిశుక్రవారం మధ్యాహ్న సమయంలో మఠంపల్లి మండలానికి చెందిన రైతు బోరెం పోసుకొని రాగ మూలమలుపు వద్ద పల్టీ కొట్టగా అదే మూల మలుపు వద్ద ఒడ్లు చెరుకుకుంటూ కూర్చున్న దిర్శించర్ల గ్రామానికి చెందిన రాపోలు సాయమ్మ కి స్థానికులు తెలిపిన ప్రకారం బోరెం వద్ల తాకిడికి నడుము విరిగి కాళ్లు సచ్చు పడిపోయాయి అని తెలిపారు. స్థానికుల సహాయంతో అంబులెన్స్ లో హాస్పిటల్ కి తరలించారు.అలాగే కంకర లోడ్స్ హైట్ గా పోసుకొని రావటం వల్ల ఆ మూలమలుపులో కంకర కింద పడడంతో వాహనదారులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి.సూచిక బోర్డులు ఏర్పాటు చేసి సమస్య పరిష్కారం చేయాలని ప్రయాణికులు,వాహనదారులు కోరుతున్నారు.

## రైతుల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం :

### కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు : కీసర సంతోష్ రెడ్డి



**మోతె ఏప్రిల్11 ( ప్రజాజ్యోతి )** రైతుల ఆర్థిక అభివృద్ధి సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం అని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి అన్నారు. శుక్రవారం మోతె మండల పరిధిలోని అన్నారి గూడెం గ్రామంలో శుక్రవారం ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి దాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి ఆయన మాట్లాడుతూ రైతులు ఆరుకాలం కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని రైతులు మధ్య దళారీలకు అమ్మకుండా నాణ్యమైన సరుకును చేసి ప్రభుత్వ కొనుకోలు కేంద్రాలకు తరలించి ప్రభుత్వ మద్దతు ధర పొంది ఆర్థికంగా ఎదగాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు సీసీ శ్రీనివాస్,పులి ఈదయ్య, డాక్టర్ వెంకట్ నారాయణ, డీలర్ ప్రభాకర్, ఆది నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## చెస్ చిచ్చరపిడుగు గుండా కార్తికేయ వరల్డ్ రికార్డ్ సాధించటం అభినందనీయం....!

### - నోబుల్ వరల్డ్ రికార్డ్ సర్టిఫికెట్, మెడల్ కార్తికేయ కు అందజేసిన సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్



**మిర్యాలగూడ, ఏప్రిల్ 11, ( ప్రజాజ్యోతి ):** చదరంగం లో నోబుల్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ చిన్నవయసులోనే మిర్యాలగూడ పట్టణానికి చెందిన గుండా కార్తికేయ సాధించడంఅభినందనీయమని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ అన్నారు. శుక్రవారం మిర్యాలగూడపట్టణంలోని డైమండ్ చెస్ అకాడమీ కార్యాలయంలో చెస్ చిచ్చరపిడుగు మాస్టర్ కార్తికేయకు నోబుల్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ సంస్థ నుండి వచ్చిన సర్టిఫికెట్, పతకాన్ని సబ్ కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదరంగంలో అత్యంత త్వరగా చెక్మెట్లను పెట్టడంలో ఆంధ్ర ప్రదేశ్ చెందిన నారాదేవాన్ష్ పేరిట వున్న రికార్డు( 11:59 )ను బ్రేక్ చేస్తూ మాస్టర్ కార్తికేయ కేవలం 9 నిమిషాల 41 సెకండ్లలో పూర్తిచేసి సరికొత్త ప్రపంచ రికార్డు నెలకొల్పడం తెలంగాణ రాష్ట్రానికి గర్వకారమన్నారు. ఈ సందర్భంగా డైమండ్ చెస్ అకాడమీ కోచ్ అంతర్జాతీయ చెస్ క్రీడాకారిణి మాశెట్టి దివ్యశ్రీ ని అభినందించి,కార్తికేయ, తల్లిదండ్రులు మహా టీవీ రిపోర్టర్ మహేష్ చంద్రకళ దంపతులను ప్రత్యేకంగా ప్రశంసించారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల పట్ల కూడా ఆసక్తి పెంచుకోవాలని సబ్ కలెక్టర్ అన్నారు. ఉన్నత లక్ష్యాలను చేరుకోవటానికి క్రీడలు కూడా దోహదపడతాయని అన్నారు. పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న మిర్యాలగూడ లో క్రీడల్లో కూడా అత్యుత్తమ ప్రతిభవంతులు తయారు కావాలన్నారు. మిర్యాలగూడకు ప్రపంచ ఖ్యాతిని తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో దామరచర్ల తహసిల్దార్ జవహర్ లాల్ ,డైమండ్ నేత్ర నిధి వ్యవస్థాపకులు లయన్ మాశెట్టి శ్రీనివాస్ ( డైమండ్) మాశెట్టి గీతాడైమండ్, సీనియర్ జర్నలిస్టులు ఖాజ హామీదుద్దీన్, ఎండి అస్లాం, ప్రభా వెంకన్న, నాగయ్య, నజీమ్, ప్రసాద్, మంద సైదులు, నరేందర్ రెడ్డి, అశోక్, రమేష్, వెంకట్, మహేష్, జయరాజ్, మనోజ్, నాగేందర్, నక్క శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## వక్ఫ్ సవరణ చట్టాన్ని వెనక్కి తీసుకోవాలి




**మఠంపల్లి ఏప్రిల్ 11 ప్రజా జ్యోతి** మఠంపల్లి మండల కేంద్రంలో ఉన్న మర్కస్ మస్జిద్ వద్ద వక్ఫ్ బోర్డు సవరణ చట్టం కి వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం మీద నిరసన కార్యక్రమం జరిగింది.ఇట్టి సమావేశంలో మౌలానా అబ్దుల్ ఖాదిర్ సాహెబ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ముస్లిం మైనారిటీలకు వ్యతిరేకంగా అలాగే ముస్లిమ్ హక్కులను కాలరాస్తూ వికృత చేష్టలకు ఒడిగట్టిందని తెలిపారు.మన పూర్వీకులు స్వంత లాభం మానుకొని తమ ఆస్తులను వక్ఫ్ కొరకు ఇచ్చినారని ఇప్పుడు ఆ చట్టం ద్వారా అలాంటి ఆస్తులు ప్రమాదంలో పడుతున్నాయని అలాగే దానీ వల్ల మేలు జరిగే విషయం లో వ్యతిరేకంగా కేంద్రము తమ వక్ఫ్ బోర్డు నుంచి లాక్కునే విధంగా నల్ల చట్టాలను మా మీద రుద్దుతున్నారని తేలిపోయారు.ఏ ప్రభుత్వం అయినా దేశంలో ఉన్న మైనారిటీల మీద సంక్షేమం మరిచి ఇలాగే ప్రవర్తిస్తే తగిన మూల్యం చెల్లించాల్సి ఉంటుంది అని తెలిపారు.అలాగే ఇట్టి కార్యక్రమంలో మండలం ముస్లిం మైనారిటీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు వహాభ్ మాట్లాడుతూ 13 వ తేదీన ఈ బిల్లు కి వ్యతిరేకంగా హుస్సేన్ సాగర్,ట్యాంక్ బండ్ వద్ద నిరసన కార్యక్రమం కు వచ్చి మద్దతు తెలపాలని కోరారు.ఇట్టి కార్యక్రమంలో మౌలానా అబుల్ రహామాన్ సాహెబ్,మౌలానా షకీల్ సాహెబ్, హాఫిజ్ ఇమామ్ అలి,హాఫీజ్ సుభని సాహెబ్, జానీ,జహంగీర్, రిజ్వాన్,మధర్ సాహెబ్, సుభని,ఉమర్,హాసన్ మియ,హుస్సేన్,నజీర్ తదితరులు పాల్గొన్నారు.

## యువత మత్తు పదార్థాలకు బానిసై భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు.

### - ఎస్సై ఐలయ్య



**నాగారం ఏప్రిల్ 11 ప్రజా జ్యోతి.** యువత గంజాయి డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు బానిసలై భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని నాగారం ఎస్సై ఐలయ్య అన్నారు. శుక్రవారం నాగారం మండల కేంద్రంలో పోలీస్ కళాబృందం చే గంజాయి డ్రగ్స్ ఆన్లైన్ బెట్టి సైబర్ నేరాలు రోడ్డు ప్రమాదాల నివారణ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల రక్షణ కోసం పోలీసులు పని చేస్తున్నారని అన్నారు. గ్రామాలలో శాంతి భద్రతలు అదుపులో ఉంటే ప్రశాంత వాతావరణం నెలకొని గ్రామాలు అభివృద్ధి పథంలో నడుస్తాయని అన్నారు. తల్లిదండ్రులు పిల్లల నడవడిక పై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. మహిళల కోసం ప్రత్యేక చట్టాలు ఏర్పడ్డాయని ఎవరైనా మహిళలను వేధింపుల గురి చేసినట్లయితే షి టీం నెంబర్ 8712686056 కి కాల్ చేసి సమాచారం అందించాలన్నారు. యువత అసాంఘిక కార్యక్రమాల్లో పాల్గొనవద్దని కోరారు శాంతి భద్రతలకు విఘాతం కలిగించిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ వల్కి వెంకన్న కానిస్టేబుల్స్ శ్రీనివాస్ నరేష్ కమలాకర్ నరసింహా హెూంగార్డు వీరన్న పోలీస్ కళాబృందం ఇంచార్జ్ ఎల్లయ్య గోపయ్య చారి కృష్ణ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగాన్ని రక్షించుకోవడం మన అందరి బాధ్యత

**తుర్కపల్లి మండలం, ఏప్రిల్ 11(ప్రజా జ్యోతి )** రాజ్యాంగాన్ని రక్షించుకోవడం మన అందరి బాధ్యత, హక్కు అని ఆలేరు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అయినాల చైతన్య మహేందర్రెడ్డి అన్నారు. శుక్రవారం తుర్కపల్లి మండలం కొండాపురం, వాసాలమర్రి గ్రామాల్లో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా గాంధీజీ, అంబేద్కర్ చిత్రపటాలను, రాజ్యాంగాన్ని చేతిలో పట్టుకొని ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారత రాజ్యాంగం పై జరుగుతున్న వివక్షతను ఖండిస్తూ భారత రాజ్యాంగం విలువలను భావితరాలకు తెలియజేయాలని, రాజ్యాంగ విశిష్టతను కాపాడాలని అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ చాలా భాస్కర్ రెడ్డి, జిల్లా డొంకెన వెంకటేష్, మండల ఉపాధ్యక్షుడు భూక్య రాజారాం నాయక్ బీసీ సెల్ మండల అధ్యక్షుడు రామగొని వెంకటేష్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు సోన్నాయిల రఘు, గ్రామ శాఖ అధ్యక్షులు దొమ్మాట బాబు, కొన్నేదుర్వాసులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు



## విద్యుత్కు అంతరాయం.

**మునగాల ఏప్రిల్ 11 ప్రజా జ్యోతి):-** మునగాల మండలం రేపాల సబ్స్టేషన్ పరిధిలో ఏజీఎల్ ఫీడర్ మీద విద్యుత్ మరమ్మత్తుల కారణంగా నేడు ఉదయం ఆరు గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు రేపాల సబ్స్టేషన్ పరిధిలో ఉన్న సీతానగరం మరియు సీతానగరం తండా గ్రామాలకు మరియు వ్యవసాయానికి విద్యుత్ అంతరాయం ఏర్పడును కావున ఆయా గ్రామాల ప్రజలు సహకరించగలరు అని విద్యుత్ శాఖ ఏఈ ప్రజలను కోరారు.

## వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా ఉబ్బు వెంకటయ్య

### - వైస్ చైర్మన్ గా ఆకుల ఇంద్రసేన రెడ్డి

### - ఏప్రిల్ 13న ప్రమాణస్వీకారం



**చౌటుప్పల్, ఏప్రిల్ 11 ( ప్రజా జ్యోతి )** చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గా ఉబ్బు వెంకటయ్య నియమితులయ్యారు. ఈ మేరకు వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఎం. రఘునందన్ రావు ఉత్తర్వులను జారీ చేశారు.వైస్ చైర్మన్ గా ఆకుల ఇంద్రసేనారెడ్డి, డైరెక్టర్లు గా బోయ వెంకటేశం, కరెంటు శంకర్,ఢిల్లీ చంద్రకళ,చప్పిడి సంజీవరెడ్డి, కాటేపల్లి నవీన్ గౌడ్, మహమ్మద్ గౌస్ ఖాన్,చీ ముల వెంకట్ రెడ్డి,పబ్బు శ్రీకాంత్,మర్రి రాజిరెడ్డి, సుర్వి వెంకటేష్,దాచేపల్లి విజయ్,గజ్జల కృష్ణమూర్తి నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఉబ్బు వెంకటయ్య, మాట్లాడుతూ తన మీద నమ్మకంతో మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియమించినందుకు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రైతులకు ప్రజలకు కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కరిస్తానన్నారు. ఏప్రిల్ 13న జరిగే మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రమాణ స్వీకారానికి కార్యకర్తలు శ్రేయోభిలాషులు స్వచ్ఛందంగా తరలిరావాలని కోరారు.

## ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి.

### మునగాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల జైపాల్ రెడ్డి.



**మునగాల ఏప్రిల్ 11 ప్రజా జ్యోతి):-** మునగాల మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కోదాడ శాసన సభ్యురాలు నలమాధ ఉత్తం పద్మావతి రెడ్డి ప్రారంభోత్సవం చేయడానికి విచ్చేయుచున్నారని కనుక మండలంలోని అన్ని గ్రామాల ముఖ్య నాయకులు, అధ్యక్షులు, కార్యదర్శులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మునగాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల జైపాల్ రెడ్డి తెలిపారు.

## ప్రభుత్వ సెలవు రోజుల్లో కూడా రాజీవ్ యువశక్తి దరఖాస్తుల స్వీకరణ



**నల్గొండ ఏప్రిల్ 11(ప్రజాజ్యోతి ప్రతినిధి)**బీ ఈ నెల రెండవ శనివారం,సోమవారాలు ప్రభుత్వ సెలవు లు కావడం తో ఎలాంటి ఇబ్బంది లేకుండా రాజీవ్ యువశక్తి పథకం కింద దరఖాస్తులను తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఒక ప్రకటనలలో స్పష్టం చేశారు. రాజీవ్ యువ శక్తి పథకం కింద నిరుద్యోగులైన ఎస్సీ, ఎస్టీ, బి సి, మైనార్టీ ,ఈబీసీ యువత స్వయం ఉపాధి పొందేందుకు దరఖాస్తులను సమర్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 14న చివరి తేదీగా నిర్ణయించిందని, అయితే రెండవ శనివారం, ఆదివారం, సోమవారం వరుసగా మూడు రోజులు ప్రభుత్వ సెలవులు వచ్చాయని, ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఆదివారం మాత్రం మినహాయించి రెండవ శనివారం, సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఏప్రిల్ 14న దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని ఆమె స్పష్టం చేశారు. అందువల్ల ఈ రెండు రోజుల్లో మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయాలు, మున్సిపల్ కార్యాలయాలలోని ప్రజాపాలన సేవా కేంద్రాలలో దరఖాస్తులను సమర్పించవచ్చని కలెక్టర్ తెలిపారు.

# మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాల కోసం అందరం పోరాడాలి

**బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలంపల్లి సుధాకర్ గౌడ్**



**మునగాల ఏప్రిల్ 11 ప్రజా జ్యోతి):-** మహాత్మ జ్యోతిరావు పూలే 199 జయంతి సందర్భంగా ఆకుపాముల గ్రామంలో మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలంపల్లి సుధాకర్ గౌడ్ మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే చేసిన త్యాగాలను స్మరించుకుంటూ, ప్రతి ఒక్కరు ఆయన మార్గంలో నడుస్తూ, ఆయన ఆశయ సాధనకోసం ప్రతి ఒక్కరు పోరాడాల న్నారు. సమాజంలో పేద ప్రజలు విద్యకు దూరమవుతున్నారు అని విద్య ద్వారానే అభ్యున్నతి వస్తుందని పేద ప్రజలకు మేలు జరుగుతుందని భావించిన జ్యోతిరావు పూలే దంపతులు విద్యాలయాలు స్థాపించి సమాజంలో పేద ప్రజల మార్పు కోసం పోరాటం చేశారని వారు చేసిన త్యాగాలు మరువలేనివి వారి ఆశయాల కోసం ప్రతి ఒక్కరు నేడు పోరాడాలని అన్నారు

# ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి.



**మునగాల ఏప్రిల్ 11 ప్రజా జ్యోతి):-** మునగాల మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో మహాత్మా జ్యోతిరావు పూలే 199 జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మునగాల మండల తాసిల్దార్ వలిగొండ ఆంజనేయులు ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, గ్రామపంచాయతీ సిబ్బంది, సీపీఎం పార్టీ సీనియర్ నాయకులు బుర్రి శ్రీరాములు పాల్గొన్నారు.

# అదుపుతప్పి రోడ్డు కిందికి దూసుకెళ్లిన టాటా ఏసీ

**తృటిలో తప్పిన ఘోర ప్రమాదం**

**ఎలాంటి ప్రమాదం జరగకుండా బయటపడిన డ్రైవర్**

**గుండాల ఏప్రిల్ 11(ప్రజా జ్యోతి)**యాదాద్రి జిల్లా గుండాల మండలంలో త్రుటిలో ఘోర ప్రమాదం తప్పింది, జనగామ జిల్లా కొడకండ్ల మండలం నర్సింగపురం గ్రామానికి చెందిన పనస బిక్షం( 28) మోత్కూరు నుండి గుండాల వైపు టి ఎస్ 05యు ఎ 1885 నెంబర్ గల టాటాఎ సి ని డ్రైవింగ్ చేసుకుంటూ వస్తుండగా కట్ట మైసమ్మ గుడి ముందు అదుపుతప్పి రోడ్డు కిందికి చెట్ల పొదల్లోకి దూసుకెళ్లి బోల్తా పడింది. అదృష్టవశాత్తు అందులో ఉన్న డ్రైవర్ కు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. విషయం తెలుసుకున్న గుండాల పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, ప్రశాంత్, జహంగీర్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# మహాత్మా పూలే జీవితం యువతకు స్ఫూర్తిదాయకం

**- ఎమ్మెల్యే బి ఎల్ ఆర్**





**మిర్యాలగూడ, ఏప్రిల్ 11,( ప్రజాజ్యోతి ):** సంఘసంస్కర్త మహాత్మా జ్యోతిబా పూలే జీవితం నేటి యువతకు స్ఫూర్తిదాయకమన్నారు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బిఎల్ఆర్ ),ఎమ్మెల్సీ కె. శంకర్ నాయక్ లు శుక్రవారం మహాత్మా జ్యోతి రావు పూలే 198వ జయంతి సందర్భంగా కాంగ్రెస్ నాయకులతో కలసి పట్టణంలోని జ్యోతి రావు పులే విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళు లు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూసుప్రసిద్ధ భారతీయ సామాజిక కార్యకర్త, ఆలోచనాపరుడు, కుల వ్యతిరేక, సంఘ సంస్కర్త రచయిత. పూలే అంటరానితనం నిర్మూలన కోసం పనిచేశాడన్నారు.మహిళలు మరియు అణగారిన కులాల ప్రజలలో విద్యావ్యాప్తికి తన వంతు కృషిని కొనసాగించాడనా న్నరు. పూలే తన భార్య సావిత్రిభాయి పూలేతో కలిసి 1848లో పూణెలో బాలికల కోసం మొదటి పాఠశాలను ప్రారంభించాడని, తద్వారా విద్య వ్యాప్తి ావించాడన్నారు.పూలే అనుచరులు, అట్టడుగు కులాల ప్రజలకు సమాన హక్కులను సాధించడానికి సత్యశోధక్ సమాజ్‌ను స్థాపించారని, భారతదేశం లో సాంఘిక సంస్కరణ ఉద్యమంలో పూలే ఒక ముఖ్యమైన వ్యక్తిగా పరిగణించబడ్డాడనా న్రు.పూలే కలలు కన్న సమాజం నిర్మాణం కోసం కాంగ్రెస్ పార్టీ,రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లు కృషి చేస్తూ రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాలకు సమాన హక్కులు కల్పించేందుకు కుల గణననిర్వహించారని అన్నారు.అలాగే %దీజ% లకు 42 శాతం రిజర్వేషన్ పెంచి వారి అభ్యున్నతిని పెంచేందుకు కృషి చేశారని అన్నారు.జ్యోతి రావు పూలే వారి సతీమణి సావిత్రి బాయ్ పూలే మహిళా అభ్యున్నతి కోసం వారికి విద్యను అందించేందుకు కృషి చేశారన్నారు.అదే విధంగా కాంగ్రెస్ పార్టీ కూడా మన రాష్ట్రంలో మహిళల అభ్యున్నతికి పెద్ద పీట వేస్తుంది అని అన్నారు. పూలేఆశయ సాధనలో ప్రతిఒక్కరూభాగస్వామ్యులు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బి ఎల్ అర్బ్రదర్స్ పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాల కోసం యువత పోరాడాలి.

**బిసి విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్**



**మునగాల ఏప్రిల్ 11 ప్రజా జ్యోతి):-** యువత మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాల కోసం పోరాడాలని బిసి విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్ పిలుపునిచ్చారు శుక్రవారం నాడు మహాత్మ జ్యోతిరావు పూలే 199 జయంతి సందర్భంగా మునగాలలో మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్ మాట్లాడుతూ విద్య ద్వారానే పేద వర్గాల అభ్యున్నతి సాధ్యమని భావించిన మహాత్మ జ్యోతిరావు పూలే దంపతులు ఆ దిశగా విద్యాలయాలు స్థాపించి సమాజంలో మార్పు కోసం పోరాటం చేశారని చేశారని వారు త్యాగాలు మరువలేవని వారి పోరాటాలను నేటి యువత ఆదర్శంగా తీసుకొని వారి ఆశయాల కోసం పోరాడాలని ఉన్నారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ట్యాంక్ బండు మీద జ్యోతిరావు పూలే విగ్రహాన్ని నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరారు.బీసీ యువ నాయకుడు సిరికొండ అజయ్ మాట్లాడుతూ నేటి యువత మహనీయుల త్యాగాలను గుర్తుంచుకొని సామాజిక న్యాయం కోసం పోరాడాలన్నారు. ఈ, కార్యక్రమంలో పల్లె గోపి రాంబాబు , మట్టయ్య తదితరులు పాల్గొన్నారు

# ఏప్రిల్ 13న హైదరాబాద్ లో జరిగే వక్ఫ్ బచావో మార్చ్ ను జయప్రదం చేయండి

## వక్ఫ్ ప్రొటెక్షన్ కమిటీ యాదాద్రి జిల్లా అధ్యక్షులు ఇంతియాజ్ అహ్మద్



**భువనగిరి,ఏప్రిల్ 11 (ప్రజాజ్యోతి)** ఏప్రిల్,13వ తేదీన ఆదివారం మధ్యాహ్నం హైదరాబాద్ లోని ట్యాంక్ బండ్ వద్ద జరిగే వక్ఫ్ బచావో మార్చ్ ను విజయవంతం చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా వక్ఫ్ ప్రొటెక్షన్ కమిటీ జిల్లా అధ్యక్షులు ఎండీ ఇంతియాజ్ కోరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మైనారిటీ లను అణచివేసే,కుట్రలో భాగంగానే బిజెపి,కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ సవరణ,బిల్లును తీసుకొ చ్చిందని బీజేపీ ప్రభుత్వం పై మండి పడ్డారు.అదే విధంగా పార్లమెంట్ ముందుకు,వక్ఫ్ బిల్లు రావడం అంటే యావత్ భారతదేశానికి బ్లాక్ డే చీకటి రోజుగా మిగిలి పోతుందని తెలిపారు.అలాగే వక్ఫ్ బిల్లును దేశంలోని 20 కోట్ల మంది వ్యతిరేకించినప్పటికీ పట్టించుకోకపోవడం ప్రజా స్వామ్య,విద్రోహ చర్య అని అన్నారు.ఇది కేవలం,వక్ఫ్ బిల్లు పోరాటం కాకుండా ముస్లిం మైనార్టీల ప్రయోజ నాలను దెబ్బతీసే వక్ఫ్ బిల్లుకు టిడిపి జనసేన పార్టీ మద్దతు పలకడం దారుణమని మండిపడ్డారు.ఇది రాజ్యాంగ రక్షణ కోసం జరుగుతున్న యుద్ధమని స్పష్టం చేసారు. హైదరాబాద్ లో జరిగే వక్ఫ్ బచావో ధర్నా లో సిక్కులు , క్రైస్తవులు,దళితులు సహా పలు వర్గాలు మద్దతు ఇస్తున్నాయని,ఇది మత పరమైన పోరాటం కాదని, ప్రభుత్వ అణచివేతకు వ్యతిరేకంగా, చేపట్టేపోరాటమని ఈ పోరాటానికి అందరు కుల మతాలకు అతీతంగా ఐక్యంగా నిలవాలని పిలుపునిచ్చారు.

# ఘనంగా పోషణ అభియాన్ కార్యక్రమం

**మునగాల ఏప్రిల్ 11 ప్రజా జ్యోతి):-**మునగాల మండల కేంద్రంలోని అంగన్వాడి -4 లో పోషణ అభియాన్ కార్యక్రమంలో భాగంగా పోషణ పక్షంలో స్థానిక ఆహార పదార్థాలు, చిరుధాన్యాలను ఉపయోగించి అనుబంధ ఆహారం వంటకాలను తయారు చేయడం పై ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. గర్భిణీ స్త్రీలు పేరు నమోదైన దగ్గర నుండి పిల్లలు పుట్టిన వెయ్యి రోజుల వరకు తీసుకోవాల్సిన సంరక్షణ, తల్లిపాల ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ సంధ్యారాణి, ఆయా ఎస్కే. రేష్మ ,ఆశ వర్కర్లు కే. అనిత, గర్భిణి స్త్రీలు, బాలింతలు, పిల్లలు పాల్గొన్నారు.

